ప్రజాశక్తి
ఆదివారం అనుబంధం
14 ఆగస్టు, 2011

ENTERED

చరిత్ర బురుజుపై స్వతంత్ర పతాక

హ్యాపీ బర్త్‌డే

(2011 ఆగస్టు 14 నుంచి
2011 ఆగస్టు 20 వరకు)

పి.భరత్‌తేజ-పి.ప్రజ్వల
5సం॥, ఆగస్టు-18-3సం॥, ఆగస్టు-2008
మానస-లక్ష్మయ్య
రంగాపురం-నల్లగొండ

రిద్ధీరాయ్
1సం॥,ఆగస్టు-14
జయతి-సంజీత్‌రాయ్
మలక్‌పేట్-హైదరాబాద్

కె.షణ్ముఖ నందు
1సం॥,ఆగస్టు-14
మాధవి-చిన్నరామప్ప
గొండిపర్ల-కర్నూలు

జి.అభినవ్
4సం॥,ఆగస్టు-2007
రాణి-రఘు
మేదివెన్-మ॥నగర్

అన్వేష్
4సం॥,ఆగస్టు-2007
జ్యోతి-ముత్యంరావు
కరీంనగర్

సిహెచ్. వర్ష
11సం॥,ఆగస్టు-14
కుర్వమ్మ-చెన్నయ్య
బాగ్‌లింగంపల్లి-హైదరాబాద్

పి.స్పందన
5సం॥ ఆగస్టు-18
సమత-లక్ష్మీరెడ్డి
అమెరికా

బి.సీతూ
1సం॥,ఆగస్టు-12
కవిత-శ్రీనివాసులు
మక్తమాధారం-మహబూబ్‌నగర్

టి.త్రివిక్రమ్‌రెడ్డి
3సం॥, ఆగస్టు-2008
సంధ్య-కాశిరెడ్డి
మార్కాపురం-ప్రకాశం

కె.కళ్యాణి
10సం॥, ఆగస్టు-15
జయమ్మ-శ్రీనివాసాచారి
అంబర్‌పేట్-మెదక్

కె.అన్వేష్
7సం॥, ఆగస్టు-19
శివకుమారి-కె.వి
బాలాజీనగర్-విజయవాడ

బి.సూర్జిత్
ఆగస్టు-20
సుహాసిని-ముత్యాలరావు
గుంటూరు

సదాఫ్‌అలీ(బన్నీ)
6సం॥, ఆగస్టు-2005
మొబీనా-రఫీబాషా
నెల్లూరు

ఎం.ఏడుకొండలు
9సం॥, ఆగస్టు-17
ఉష-పోతురాజు
ప్రత్తిపాడు-గుంటూరు

ENTERED

మనలో మాట

ఎవరి లెక్కలు వారివి



కాయం అంటూ వున్నాక రోగం రాక మానదు. రోగం అంటూ వచ్చాక వైద్యం తప్పదు. ఆ కాయం బీదవాడిదైతే ఎవ్వరికీ పట్టదు. ధనికుడిదో, ప్రముఖుడిదో అయితే ఎక్కడలేని హడావిడి. వైద్యశిఖామణులే ఆగమేఘాల మీద ఇంటికొచ్చి మరీ చికిత్సలు, సేవలు అందిస్తారు. అలా కాకపోయినా ఐదునక్షత్రాల హోటళ్లను తలపించే ఆసుపత్రులకెళ్లి పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా తిరిగి వస్తుంటారు. ఈలోపు జరిగే ప్రచారం అంతా ఇంతా కాదు. పరామర్శలు, ప్రార్ధనలు అన్నీ ఇన్నీ కావు.

ఆ మధ్య మన మాజీ సిఎం వైఎస్సార్ హెలికాప్టర్‌తో సహా మిస్సయినప్పుడు ఎన్ని పూజలు చేశారు! గుళ్లు, దర్గాలు, చర్చిలు అన్న బేధం లేకుండా అన్ని చోట్లా ప్రత్యేక ప్రార్ధనలు జరిపించారు. ఇటీవల సినీనటుడు రజనీకాంత్ అస్వస్థులైనప్పుడు అభిమానులు చేసిన పూజలు, మొక్కిన మొక్కులు చూశాం. తనను తాను కలియుగ దైవంగా ప్రచారం చేసుకున్న పుట్టపర్తి సాయిబాబా అనారోగ్యంతో మంచం పట్టినప్పుడు ఏమైంది? భగవాన్లవారి ఆరోగ్యం కుదుటపడాలని భక్తులు, భోక్తలు ప్రత్యేకమైన పూజలు, వ్రతాలు, యాగాలు చేసేశారు. ఇహ తాజాగా కాంగ్రెస్ అధినేత్రి సోనియా మేడమ్ ఎక్కడో అమెరికాలో ఆపరేషన్ చేయించుకుంటే ఇక్కడ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించారు. మేడమ్‌గారి వీరవిధేయులొకరు అమ్మ చల్లగా వుండాలని మహంకాళీ ఆలయంలో శతచండీ యాగం చేయించారు. పనిలోపనిగా రుద్రహోమం, మృత్యుంజయ హోమం, నవగ్రహ శాంతులు కూడా జరిపించేశారు. అదీ సతీ సమేతంగా. మేడమ్‌గారు క్షేమంగా అమెరికా నుంచి ఇండియా తిరిగివచ్చే వరకూ పదహారు మంది వేదపండితులు ఈ యాగం చేస్తూనే వుంటారట. పైగా ఢిల్లీలోని తన నివాసంలో యాగం చేయించేందుకు కొందరు వేదపండితులను అక్కడికి తీసుకెళ్లాలన్న యోచన కూడా చేశారు. ఈయనగారు తన వరకు తను యాగాలు, పూజలు చేయడంతో సరిపుచ్చుకుంటే ఓ మంత్రిగారు మరో నాలుగడుగులు ముందుకేసేశారు. తాను గుడిలో, చర్చిలో పూజలు చేసిందికాక అందరూ అదే విధంగా దైవప్రార్ధనలు చేయాలని విజ్ఞప్తులు చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలు కొందరు 'సోనియా ఆరోగ్యం బాగుపడాలి' అంటూ నినాదాలు చేస్తూ తిరుమలలో ఆలయం ముందు వందల కొద్ది కొబ్బరికాయలు కొట్టారు. మరోచోటైతే పొర్లు దండాలు పెట్టారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అమ్మ క్షేమం కోసం పూజలు చేశారు.

రోగం వస్తే డాక్టర్ దగ్గరకు పోవడం శాస్త్రం. అలా కాకుండా గుడికి మాత్రమే వెళ్లి పూజలు, వ్రతాలు, యాగాలు, ప్రార్ధనలు చేయడం పైత్యం. ఇక్కడ తమాషా ఏమంటే వైద్యమూ జరుగుతోంది... వేదపండితుల యాగమూ నడుస్తోంది. సూపర్‌స్టార్ అంటే సినీనటుడు కాబట్టి అభిమానులుండడం సహజం. ఆయన కోలుకోవాలని పూజలు చేయడంలో వారి స్వలాభమేమీ లేదు. కేవలం తమ ఆరాధ్యనటుడు కోలుకోవాలన్న ఆకాంక్ష, అమాయకత్వం తప్ప. కానీ కలియుగ దైవంగా కొలిచిన సాయిబాబాకు జబ్బు చేయడమేంటో...ఆయనకు జబ్బు నయం కావాలని మరో దేవుడిని వేడుకోవడమేమిటో అర్ధమే కాదు. ఇంక మేడమ్‌గారి ఆరోగ్యం కోసం నేతలు పడుతున్న ఆతురత వుండదగినదే. సాటిమనిషి జబ్బుపడినప్పుడు త్వరితగతిన స్వస్థత చేకూరాలని కాంక్షించడం ఆక్షేపణీయం కాదు. కాకపోతే యాగాలు, పూజలు, ప్రార్ధనలు, ప్రకటనలు పోటాపోటీగా చేయడమే కూసింత విడ్డూరంగా వుంది. ఇలా అతి విధేయతను చూపడం భవిష్యత్తులో తమకు కలిగే లాభం కోసమేనా! ఎవరి లెక్కలు వారివి మరి!! ★

ఈ సంచికలో....

టపా	...	2
కవిత్వమ్	...	4
సినిమా కబుర్లు	...	10
చూద్దామా	...	12
తిరుమల నామాలగెవి చూద్దామా...		13
అట్టమీది కథ	...	14
ఎవరిగోల వారిది	...	17
కథ	...	18
కొత్తపుస్తకాలు	...	21
బాలనేస్తాలు	...	22
మాటల కోట	...	24

ఇంకా...

రుచి ... 3

దమ్ ఆలూ మసాలా

తెలుసుకుందామా ... 6

మున్సిపల్ స్కూల్లో ర్యాంకుల పంట

ఈ పేజ్ .. 8

20 వసంతాల వరల్డ్ వైడ్ వెబ్

వికాసం ... 20

పిల్లలు ఎందుకు పుట్టడం లేదు?



ఆలోచింపజేసిన కథ

ఈ వారం అట్టమీది కథ 'తెలుగు అమెరికా' బాగుంది. ఇంతకుముందు అమెరికా గురించి కొంతవరకు విన్నాం గానీ ఇంత విపులంగా తెలియదు. ఎన్నో తెలియని విషయాలు తెలిపినందుకు ధన్యవాదాలు. 'కవితలు' సందేశాత్మకంగా ఉన్నాయి. "ఆమె" కథ సెన్సిబుల్‌గా ఉంది. "సహజీవనం" కథ ఆలోచింపజేసింది.

మోతి మోహనరంగా,
సూర్యాపేట.

అలరించిన అమెరికా విశేషాలు

ఈ వారం సంచికలో 'తెలుగు అమెరికా' విశేషాలు అలరించాయి. అమెరికాలో తెలుగు మహాసభలు జరగడం తెలుసు: కానీ ఈ వ్యాసం చదివాక తెలుగు వారి జీవన విధానం, వారి ఇళ్లు, ఆరోగ్య విషయాలపై కొంత వరకు అవగాహన కలిగింది. చాలా తెలియని విషయాలు తెలియజేశారు. ముఖ్యంగా పొగతాగడం నిషేధం, 12వ తరగతి వరకు ఉచిత విద్య, ట్రాఫిక్ నిబంధనలు వంటివి చదువుతుంటే ఈ విషయాల్లో మనదేశం ఎప్పుడు మారుతుందా అనిపిస్తుంది.

నూతి నారాయణరావు,
గడ్డిఅన్నారం.

మనకూ ఉంటే...

బి.వి.రాఘవులు, వై.వెంకటేశ్వరరావు తానా సభలకు వెళ్లిన సందర్భంగా అక్కడి ప్రజల జీవన విధానం, వారి స్థితిగతులు అధ్యయనం చేసి ఆ వివరాలను పాఠకులకు తెలియజేయడం బాగుంది. అమెరికాలో తలసరి ఆదాయం 40 వేల డాలర్లైతే మన తలసరి ఆదాయం 400 డాలర్లు మాత్రమే అని తెలిసినప్పుడు ఇక్కడి ప్రజల స్థితిగతులు ఎంత అధ్వానంగా ఉన్నాయో అర్థమైంది. అలాంటి పోలీస్ వ్యవస్థ మనకూ ఉంటే బావుంటుంది.

టి. శ్రీరామమూర్తి, గాజువాక.

అదే గోతిలో...

రాఘవులుగారు తన అమెరికా పర్యటన గురించి సవివరంగా చెప్పారు. గొడుగు గుసగుసలు బాగున్నాయి. టెలిఫోన్ దొంగలు ఆ ఫోన్ల ద్వారానే పట్టుబడాలి.

వాస్తు రామచంద్ర, నెల్లూరు.

కథ బాగుంది

కిరణ్మయి 'సహజీవనం' కథ చాలా బాగుంది. యజమానికి శక్తినంతా ధారపోసి, వారి అభివృద్ధికి తోడ్పడి, శక్తి ఉడిగిన పశువులను దయతో చూడాలి. అలా కాకుండా వాటిని కబేళాకు తరలించే వారికి ఈ కథ కనువిప్పు కలిగిస్తుందనడంలో సందేహం లేదు. ఈ కంప్యూటర్ యుగంలో కూడా భూతదయతో కూడిన ఇతివృత్తంతో ఇటువంటి కథలు రావడం నిజంగా అభినందనీయం.

కె.సదానందం, హుజూరాబాద్.

చదవాలనిపించే పుస్తకాలు

అట్టమీది కథ 'తెలుగు అమెరికా' ఆసక్తికరంగా ఉంది. 'సహజీవనం' కథ అందించిన రావుల కిరణ్మయికి అభినందనలు. ఆహారం విషయంలో పాతుకుపోయిన అనేక అపోహల్ని తొలగించి వాస్తవాలపై అవగాహన కలిగించిన సర్వేశ్వర శర్మగారికి కృతజ్ఞతలు. 'కొత్తపుస్తకాలు' రెండూ చదవాలనిపించేలా ఉన్నాయి. 'రెక్కల ప్రపంచంలో' చిత్రాలు కనువిందు చేశాయి. 'గొడుగు గుసగుసలు' బాగున్నాయి. అడిగోపుల



వెంకటత్నమ్ కవిత భావగర్భితంగా ఉంది. 'సినిమా కబుర్ల' ద్వారా తొలి స్టూడియో, తొలి టాకీ విశేషాలతో కూడిన అపురూప సమాచారమందించారు. మొక్కజొన్న స్పెషల్సన్నీ బాగున్నాయి. 'తెలుసుకుందామా'లో డా॥విజయ్ ప్లాస్టిక్ సోలార్ సెల్స్ గురించి అనేక విషయాలు తెలియజేశారు. 'ఈ పేజ్' అంశాలు బాగుంటున్నాయి. సైబర్ స్కాటింగ్‌కు సంబంధించి అనేక విషయాలపై అవగాహన కలిగింది. 'మనలో మాట' రాజా తీగ లాగితే... వాస్తవికంగా ఉంది. ఎందెందు చూసినా అందందే అవినీతి తాండవించడం దారుణం.

నేమాన సుభాష్‌చంద్రబోస్,
శ్రీకాకుళం.





ప్రసాదం బూరెలు

కావలసిన పదార్థాలు

బొంబాయి రవ్వ - అర కేజీ
పంచదార - ముప్పావు కేజీ
నెయ్యి - పావు కేజీ, యాలకులు - 5
జీడిపప్పు - 10, పచ్చి కొబ్బరి చిప్ప - 1
బియ్యం - 300 గ్రాములు
మినప్పప్పు - 150 గ్రాములు
ఉప్పు - తగినంత, నూనె - వేయించడానికి సరిపడా

తయారు చేసే పద్ధతి

బియ్యం, మినప్పప్పు నానబెట్టి దోశల పిండిలా మెత్తగా రుబ్బుకోవాలి. బొంబాయి రవ్వ, జీడిపప్పు విడివిడిగా నేతిలో దోరగా వేయించాలి. లీటరు నీళ్లను బాగా మరగబెట్టాలి. అందులో యాలకుల పొడి వేయించిన రవ్వ, జీడిపప్పు, పంచదార, కొబ్బరి తురుము వేసి పావుగంట ఉడకనివ్వాలి. ఈ మిశ్రమాన్ని చిన్న చిన్న ఉండలు చేసుకోవాలి. వీటిని దోశల పిండిలో ముంచి కాగిన నూనెలో దోరగా వేయించాలి. వీటిని చల్లారిన తర్వాత తింటే చాలా రుచిగా ఉంటాయి.



బేసిన్ బర్ఫీ



కావలసిన పదార్థాలు

శనగపిండి - అర కిలో
కోవా - పావుకిలో
పంచదార - ముప్పావు కిలో
యాలకులు - 5
జీడిపప్పు - 25 గ్రాములు
నెయ్యి - 100 గ్రాములు

తయారు చేసే పద్ధతి

శనగపిండిలో నెయ్యి కలిపి సన్న మంటపై దోరగా వేయించాలి. పంచదారలో కొద్దిగా నీళ్లు పోసి తీగపాకం పట్టాలి. పాకం రాగానే నేతిలో వేయించిన శనగపిండి, కోవా వేసి బాగా కలపాలి (మంట తగ్గించి గరిటెతో తిప్పుతుండాలి). కాస్త దగ్గర పడగానే యాలకుల పొడి వేసి కలుపుకోవాలి. నెయ్యి పూసిన ప్లేటులో ఈ మిశ్రమం సమంగా పోసి పైన వేయించిన జీడిపప్పు అద్దాలి. కొంచెం వేడిగా ఉన్నప్పుడే చాకుతో ముక్కలు కోసుకోవాలి. అంతే రుచికరమైన బేసిన్ బర్ఫీ తయార్.



ఇరానీ సమోసా

కావలసిన పదార్థాలు

బంగాళదుంపలు - అరకిలో, మైదాపిండి - పావుకిలో
ఉల్లిపాయలు - 2, ఉప్పు - తగినంత, పసుపు - చిటికెడు
వాము - 1 టీ స్పూన్, డాల్డా - 50 గ్రాములు, పచ్చిమిర్చి - 10
నూనె - వేయించుకోడానికి సరిపడా
అల్లం వెల్లుల్లి పేస్ట్ - 1 టేబుల్ స్పూన్, పచ్చిబఠాణీలు - 1 కప్పు

తయారు చేసే విధానం

ఉప్పు, వాము, డాల్డా మైదాపిండిలో వేసి సరిపడినన్ని నీళ్లుపోసి చపాతీ పిండిలా కలిపి పెట్టుకోవాలి. బంగాళదుంపలు ఉడికించి పొట్టు తీసి ముక్కలు కోసుకోవాలి. బఠాణీలు ఉడికించాలి. బాండీలో కొంచెం నూనె వేసి సన్నగా తరిగిన ఉల్లి, పచ్చిమిర్చి ముక్కలు, అల్లం వెల్లుల్లి పేస్ట్, పసుపు, కొత్తిమీర తరుగు, బంగాళ దుంప ముక్కలు వేసి ఐదు నిమిషాలు వేయించాలి. తర్వాత ఉడికించిన బఠాణీలు, ఉప్పు, నిమ్మరసం వేసి కలపాలి. ఇప్పుడు సమోసాలో పెట్టే కూర రెడీ.

ముందుగా కలిపి పెట్టుకున్న మైదాపిండిని నిమ్మకాయ సైజులో చిన్న చిన్న ఉండలు చేసుకోవాలి. వీటిని కోడిగుడ్డు ఆకారంలో చపాతీలా రుద్దాలి. దాన్ని సగానికి అడ్డంగా చాకుతో కొయ్యాలి. ఒక్కో ముక్కను తీసుకుని రెండు చివరలు అతికిస్తే కోన్‌లా (మిఠాయి పొట్లంలా) అవుతుంది. అందులో బంగాళదుంప కూర నింపి అంచులకు తడి అంటించి మూసెయ్యాలి. వీటిని కాగిన నూనెలో దోరగా వేయించి తీస్తే చాలు. వేడి వేడి సమోసాలు రెడీ. ఇందులో బంగాళదుంప బదులు క్యారెట్లు, బీన్స్, క్యాబేజీ కూడా వేసుకోవచ్చు.

దమ్ ఆలూ మసాలా

కావలసిన పదార్థాలు

చిన్న బంగాళదుంపలు - అర కిలో (గుండ్రటివి)
ఉల్లిపాయలు - పావు కిలో, అల్లం వెల్లుల్లి పేస్ట్ - 50 గ్రాములు
ఉప్పు - తగినంత, పసుపు - చిటికెడు, నూనె - వేయించడానికి సరిపడా
గరం మసాలా - పావు టీ స్పూన్, ధనియాల పొడి - పావు టీ స్పూన్
జీలకర్ర పొడి - అర టీ స్పూన్, కారం - అర టీ స్పూన్

తయారు చేసే పద్ధతి

బంగాళదుంపలు చెక్కు తియ్యాలి. వాటిని చాకుతో చిల్లులు పొడిచి నూనెలో ఎర్రగా వేయించాలి. ఉల్లిపాయ ముక్కల్ని మెత్తగా గ్రైండ్ చెయ్యాలి. బాండీలో నూనె వేడిచేసి ఉల్లిపాయ ముక్కల పేస్ట్, అల్లం వెల్లుల్లి ముద్ద, కారం, ధనియాల పొడి వేసి కాసేపు వేయించాలి. తర్వాత వేయించిన బంగాళ దుంపలు వేసి కొద్దిసేపు ఉడకనివ్వాలి. అందులోనే కొద్దిగా నీళ్లు, ఉప్పు కలిపి సన్న మంట మీద ఉడికించాలి. దించే ముందు గరం మసాలా, జీలకర్ర పొడి వేసి కలపాలి. ఇష్టమైన వాళ్లు నిమ్మరసం కూడా పిండుకోవచ్చు.

- డి. నాగజ్యోతి, రాజంపేట, కడప.

పక్షపాతం

కనులు మూసి ప్రార్థిస్తూనే ఉన్నాం
వేదనంతా మూగగా నివేదిస్తూనే వున్నాం
ఊట బావి నీటికన్నా మిక్కుటంగా
పొంగిపొర్లే భక్తి ధారలలో మునిగిన
నిత్య ప్రవాహానుచరులం
మనసంతా నిండిన రసాస్వాదనతో
ప్రకృతి ప్రసాదించిన పుష్పించిన పుష్పాలతో
త్రికరణ శుద్ధితో ఆత్మనివేదనతో పూజించగలం
విలువైన ఉడుపులతో పెద్ద పెద్ద తొడుగులతో
స్వర్ణరాగ రంజితాభరణాలతో
రాతి బొమ్మలకైనా తలబరువైన కిరీటాలతో
ఘనగణిత గణన కందని సంపదకధిపతివైన నీకు



మా చేతుల కందిన శూన్యపు రాసులనే విదిల్చగలం
మా చేతులెత్తి ఉత్తి వందనాలు మాత్రమే ఇవ్వగలం
మా దారి పొడవునా పరుచుకున్న ఆపదలు తుడిచేయమని
గుండెలోతుల నుండి మౌనసాక్షిగా రోదిస్తూనే ఉన్నాం
నీ ఆమోదం ఉందని నోరు విప్పి చెప్పక పోతేనేం
నీతి తప్పి చేస్తున్న వ్యాపారాలలో నీకు వాటాలిచ్చి
మలినపరచిన మానవులకు అండదండలిస్తున్నావు
కాంతి వేగంతో వారి అంతస్తులను పెంచేస్తున్నావు
పక్షపాతానికే మోక్షం ప్రసాదిస్తున్నావు
నమ్మిన మేం నీవెవరి పక్షమో నిగ్గదీయలేకున్నాం

- అందె నరసింహారావు

కవిత్వమ్

సీతాకోక చిలుకలు

గెలుపు చేజారిపోయిందా?
మలుపు ఇంకా
మిగిలే ఉంది
అవకాశం కన్నా
ఆశ గొప్పది
చిగురు కొత్తదైనా
వసంతం పాతదే
మళ్లీ వస్తుంది
కోకిల స్వరాలలో
అపస్వరాలను వెతకవద్దు
ఆత్మవిశ్వాసం విడవవద్దు
రాలిపోయిన ఎండుటాకుల్లో
నీ అడుగుల ఆశయాన్ని
వినిపించు
నిరాశల గబ్బిలాలు
నిర్వేదంతో ఎగిరిపోతాయి
కళ్లలో కాంతిని నింపుకుని
కాలం యొక్క నిర్ణయాన్ని
నువ్వే శ్వాసించు
నీ నిరీక్షణల వనంలో
సీతాకోకచిలుకలు వాలతాయి
సంతోష సుమాలు
నీ సొంతం అవుతాయి



సాహిత్య సుప్తావస్థ



శిశిరం అనే శీర్షికలో
అక్షరాలు రాలిపోయిన
వృక్షాన్ని నేను
సూర్యుడు కప్పిన
గోరువెచ్చని దుప్పటిలో
ముడుచుకుపోయి
పారిజాత పద్యాలను
పొదుగుతున్న
సాహితీ సుప్తావస్థ నాది!
మార్గశిరం ముందుకు నెట్టినా
పుష్యమి పురమాయిస్తున్నా
భావజాలం బద్ధకిస్తుందా!
కాలం అనే కాగితం
విశాలం అవకుండా
కలం హలం కాలేదు
అనుభూతుల ఆమని వీస్తేగానీ
పచ్చని పద్యాలు చిగురించవు
కోకిల మాత్రమే
స్వరకల్పన చెయ్యాలని కానీ
ఈ ఎండుటాకుల సంగీతానికి
సాహిత్యం పండుతుందా!
మోడువనం తోడుగా ఉంటేనేమి
సతత హరితారణ్యంలోనే
కావ్యాలు విరబూస్తాయి

- సోమిశెట్టి వేణుగోపాల్

SPEAK ENGLISH FLUENTLY

6 లక్షలమందికి పైగా నేర్చుకున్న కోర్సు.

తెలుగు తెలిస్తే చాలు...
ఎవరయినా ఇంగ్లీష్ నేర్చుకోవచ్చు

K.V.R. B.Com.,B.L., (Director)

రోజుకు ఒక గంట చాలు... సులభ సూత్రాలతో ఇంగ్లీష్ నేర్చుకోండి

అనేక సంవత్సరాల కృషితో, విద్యార్థుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని, ఈ సులభ సూత్రాలను తయారుచేశాం. ఇంగ్లీష్ నేర్చుకోవటం సులభంగా మార్చేశాం. మీకు తెలుగు తెలిస్తే చాలు... మీరు ఇంట్లో ఉంటూనే చాలా సులభంగా ఇంగ్లీష్ నేర్చుకోవచ్చు.

స్పోకెన్ ఇంగ్లీష్‌లో శిక్షణ నిర్వహిస్తున్న కె.వి.ఆర్.

ప్రక్కనవున్న కూపన్ పంపండి లేదా ఇంకా ఈజీ:

CHENNAI:
0-9789099589

హలో: లేదా మీ అడ్రసుకు కోర్స్ మెటీరియల్ పంపమని SMS చేయండి

కోర్సు ఫీజు రూ.1,000/-లు. పై టెలిఫోన్ నెంబరుకు మీ పూర్తి పేరు, ఇంటి నెం, ఊరి పేరు, పిన్‌కోడ్‌లతో వివరంగా మీ అడ్రసును SMS ద్వారా పంపండి. ఒక వారంలో పోస్ట్‌మేన్ కోర్సు ప్యాకెట్ తీసుకొని వస్తాడు. అప్పుడు పోస్ట్‌మేన్‌కు రూ.1,000/-లు చెల్లించి కోర్సు పొందవచ్చును. మీకు ఏమైనా సందేహాలు ఉంటే పై నెంబరుకు ఫోన్‌చేసి తెలుగులోనే మాట్లాడవచ్చు.

ఈ కూపన్ పూర్తి చేసి వెంటనే పంపండి.

H.O.CHENNAI

KVR INSTITUTE TM

AWARD WINNER

New No.26, Chari Street, T.Nagar, Chennai - 17.

నాకు కె.వి.ఆర్. ఇంగ్లీష్ కోర్స్ వి.పి.పి.లో పంపండి. పోస్ట్‌మేన్‌కు రూ.1000/-లు చెల్లించి పాకెట్ తీసుకుంటాను.

Name: ....

Address: ....

.... Pin Code: ☐☐☐☐☐☐

ప్రత్యక్ష శిక్షణ కేంద్రాలు: ● **SURYAPET:** Vinayaka Degree College, Beside Canara Bank. **Cell:** 93913 68484, 92469 65030. ● **KHAMMAM:** Beside:Kaveri Restaurant, WyraRoad, **Cell:** 94409 11478. ● **CHIRALA:** D.No.13/11/10, Polimera Road, M.M.R.Complex, **Cell:** 98488 35625. ● **TANUKU:** D.No.27-8-11, Jeediguntavari Street, **Cell:** 9392210039. ● **PALAKOL:** Beside: Chaitanya Hospital, Near:Telephone Exchange. **Ph:** 228800, **Cell:** 9247463900. ● **CHITTOOR:** M.B.R.Complex,D.I.Road, **Ph:** 232502. **Cell:** 98852 81530, 9052180134. ● **ADONI:** D.No.21-121, 1st Road, S.K.D. Colony, Near: Montessori School, **Cell:** 93916 44633, 98855 12384. ● **KURNOOL:** D.No. 62/2, Fort, Near : Central Library, **Cell:** 99855 01587. ● **DHONE:** Opp: Raja Theatre, Kothapeta, **Cell:** 93904 95239 ,99480 32431 ● **TADIPATRI:** Vaddi Variety Hall, Shop No.26, Upstairs, C.B.Road, **Cell:** 93473 53709,92900 91456.

ప్రత్యక్షశిక్షణా కేంద్రం ప్రారంభించాలనుకొనే వారు 93466 54210 నెంబర్‌కి ఫోన్ చేసి సంప్రదించండి.

తెలుసుకుందాం...



మున్సిపల్ స్కూల్లో ర్యాంకుల పంట

'ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఎదురుచూసి మోసపోకుమా...నిజం మరచి నిదురపోకుమా..' అన్నాడో మహాకవి... ఓ మున్సిపల్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆ కవి మాటల నుంచే స్ఫూర్తి పొందారనిపిస్తుంది. అన్ని మున్సిపల్ స్కూళ్లకు భిన్నంగా వుంటుందక్కడి వాతావరణం. ప్రోత్సహించే ఉపాధ్యాయులు... ఆహ్లాదకరమైన వాతావరణం... కార్పొరేట్ పాఠశాలలను మరిపించే పక్కా భవనాలు.. సువిశాలమైన ఆటస్థలం.. ప్రతి విద్యార్థి మీద ప్రత్యేక శ్రద్ధ... వెరసి ఆ పాఠశాలకు రాష్ట్ర స్థాయిలో ర్యాంకుల పంట పడుతోంది. మరి అంత మంచి స్కూలు ఎక్కడుంది? ఆ వివరాలేంటో... తెలుసుకుందాం...

నేడు కార్పొరేట్ పాఠశాలలకు మంచి క్రేజ్ ఉంది.. వాటిలో చదువు'కొంటేనే' తమ పిల్లలు డాక్టర్లు, ఇంజనీర్లు అవుతారని తల్లిదండ్రుల భావన. నెల్లూరు నగరంలోని కెవిఎన్ఆర్ (కురుగంటి నాగిరెడ్డి) పాఠశాల ఇందుకు భిన్నంగా అందరి ప్రశంసలు పొందుతోంది. నగరంలోని భక్తవత్సలనగర్‌లో 1972 నవంబర్ 3న మున్సిపాల్టీ ప్రాథమిక పాఠశాలను ఏర్పాటుచేసింది.. అప్పట్లో ప్రయివేటు పాఠశాలలు లేకపోవడంతో అందరి పిల్లలకూ ఇది ఒక దేవాలయం. 1981లో దానిని ప్రాథమికోన్నత పాఠశాలగా మార్చారు. 1992లో ఉన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ అయింది. పాఠశాల నిర్మాణానికి కురుగంటి నాగిరెడ్డి కొంత సాయం చేయడంతో ఆ పాఠశాలకు ఆయన పేరు పెట్టారు. అప్పుడే విద్యావిధానంలో నూతన సంస్కరణలు రావడం ప్రారంభమయ్యాయి. ప్రయివేటు పాఠశాలల జోరు పెరిగింది. కాలక్రమేణా మున్సిపాల్ పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యత తగ్గుతూ వచ్చింది. కనీస వసతులు లేకపోవడం పోవడం, ఉపాధ్యాయుల కొరత వెరసి ప్రభుత్వ విద్యావిధానం గాడితప్పింది. చిత్తశుద్ధి ఉంటే మంచి ఫలితాలు సాధించవచ్చునని ఈ పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది నిరూపిస్తున్నారు. రెండంతస్తులలో 19 గదులతో కూడిన భవన సముదాయంలో పాఠశాల నడుస్తోంది. ప్రధానోపాధ్యాయులు ముద్దపాటి విజయప్రకాష్ ఇక్కడ వాతావరణాన్నే మార్చేశారు. ఆ పాఠశాలను విజయ పథాన నడిపిస్తున్నారు. ఉదయం 9.45 నిమిషాలకు పాఠశాల ప్రారంభమవుతుంది. ఆ పాఠశాలకు వాచ్‌మెన్, స్వీపర్ లేరు. ముందురోజు వేసుకున్న ప్రణాళిక ప్రకారం కొందరు విద్యార్థులకు పాఠశాల ఆవరణను శుభ్రంచేసే పని అప్పగిస్తారు. ఏ విద్యార్థి కూడా దీన్ని బలవంతంగా చేయరు. తమ సొంత ఇంటిలో చేస్తున్నామన్న భావనతోనే పాఠశాల ప్రాంగణాన్ని అద్దంలా మార్చుతారు. అన్నట్లు ఆ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఎంతో తెలుసా? అక్షరాలా 864. అంతమంది ఉన్నా వాతావరణం ప్రశాంతంగా ఉంటుంది. ఉదయం 9.45 నుండి సాయంత్రం 4.30 గంటల వరకు పాఠశాల నడుస్తుంది. విద్యార్థుల్లో సమాజం పట్ల బాధ్యతను పెంచేపని అక్కడ ఉపాధ్యాయులు చేస్తారు. ప్రార్థనా సమయంలో జనరల్ నాలెడ్జ్‌కు సంబంధించి ఒక ప్రశ్న వేస్తారు. సరైన సమాధానం చెప్పినవారికి అక్కడే బహుమతి ప్రదానం చేస్తారు. రోజూ పత్రికల్లో వచ్చే ముఖ్యాంశాలను విద్యార్థులకు తెలిసే విధంగా ప్రత్యేకశ్రద్ధ తీసుకుంటారు. అలాగే వారాంతంలో ఆ వారంలో జరిగిన సంఘటనలు, ప్రధానాంశాలతో క్విజ్ పోటీలు నిర్వహిస్తారు. అక్కడ విజేతలకు బహుమతులు అందజేస్తారు. ప్రధానోపాధ్యాయుని చొరవతో ఇది జరుగుతోంది. కేవలం చదువే కాకుండా సమాజం పట్ల బాధ్యతలను, ఎక్కడేం జరుగుతుందో తెలుసుకునే విధంగా సివిల్ సర్వీస్‌కు అవసరమైన విద్యావిధానం ఇక్కడ అమలు జరుగుతోంది. వాచ్‌మెన్ పని ప్రధానోపాధ్యాయుడే చేస్తారు. దాతలు ఇచ్చిన మైక్‌సెట్‌తో మొత్తం పాఠశాలను నియంత్రిస్తుంటారు.

ఉక్కుశిక్షణ .....ఉత్తమ ఫలితాలు

కేవలం పాఠశాల అందంగా ఉంటేనే సరిపోదు. అక్కడ సరుకుండాలి. నాలుగేళ్ల క్రితం వరకు ఇది అన్నింటిలాగా ఒక సాధారణ మున్సిపల్ పాఠశాల. ఇప్పుడు జిల్లాలోనే ఒక ప్రముఖ పాఠశాల. ఇందుకు ఇక్కడ విద్యార్థులు సాధిస్తున్న ఫలితాలే కారణం. ఒకప్పుడు పదోతరగతి పాసైతేనే సరిపోతుందనుకునే విద్యార్థులు ఇప్పుడు ర్యాంకుల పంట పండించేందుకు పరితపిస్తున్నారు. తామేమీ తక్కువ కాదంటూ పేద విద్యార్థులు చదువుల్లో తమ సత్తా చూపుతున్నారు. వీరిలో 90 శాతం మంది పేద, మధ్య తరగతి కుటుంబాల నుండి వచ్చినవారే. ప్రతి ఏడాదీ పాఠశాలలో పదోతరగతి ఉత్తీర్ణత శాతం పెరుగుతూ వస్తోంది.

సం	హాజరైన విద్యార్థులు	ఉత్తీర్ణతా శాతం
2007	113	69 శాతం
2008	116	72
2009	113	70
2010	117	72

ఇదే క్రమంలో జిల్లా, రాష్ట్ర స్థాయి ర్యాంకులు వస్తున్నాయి. 2002లో ఈ పాఠశాలలో చదివి అప్పట్లో 540 మార్కులు సాధించిన ఎ. దీప్తివదన డాక్టర్ కోర్సు పూర్తి చేశారు. ఈ పాఠశాలకు చెందిన ఉమామహేశ్వరరావు మొదట్లో ఒక సాధారణ విద్యార్థి. ఇక్కడ పడ్డ పునాదులతో 2006లో ఐఆర్‌టిఎస్‌కు నియమితులయ్యారు. ప్రస్తుతం ఇన్‌కమ్ టాక్స్ కమిషనర్‌గా పనిచేస్తున్నారు. 2008లో బి. సుధీర్‌బాబు పదోతరగతిలో 556 మార్కులు సాధించి నగర స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రస్తుతం అనంతపురం జెఎన్‌టియులో ఇంజనీరింగ్ చదువుతున్నారు. 2007లో వి.కవిత 562 మార్కులు సాధించి జిల్లా స్థాయి ర్యాంక్ సాధించింది. ఇప్పుడు ఆ అమ్మాయి ఇంజనీరింగ్ చేస్తోంది. ఇలా ప్రతి ఏడాదీ జిల్లా స్థాయి ర్యాంకులు సాధిస్తున్న ఆ పాఠశాల 2010లో రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల్లో మొదటి ర్యాంక్ సాధించింది. నెల్లూరు నగరంలోని సుందరయ్యకాలనీలో ఒక నిరుపేద మెకానిక్ కుటుంబానికి చెందిన కె.సుధీర్ 582 మార్కులు సాధించారు. ప్రస్తుతం ఆ విద్యార్థి ఇడుపులపాయలో ట్రిపుల్ ఐటి చదువుతున్నాడు. పేద ఇంట్లో విద్యాకుసుమం విరబూసిందని అప్పట్లో తొలిసారి "ప్రజాశక్తి" ప్రచురించింది. ఆ తరువాత అనేక సంస్థలు, ప్రభుత్వం ఆ అబ్బాయిని తగిన రీతిలో గౌరవించింది. అప్పటి జిల్లా పరిషత్ ఛైర్మన్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి 50 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. అనేక మంది అతని చదువుకు అవసరమైన సహాయ సహకారాలందించారు. సదుపాయాలుంటే ప్రయివేటు పాఠశాలలకు ధీటుగా ఫలితాలు సాధించవచ్చునని ఆ పాఠశాల నిరూపించింది.

విద్యాబోధనలో నూతన ఒరవడి

ఏదో పాఠ్యపుస్తకాల్లో ఉన్న నాలుగు అక్షరాలు నేర్పి అక్కడ ఉపాధ్యాయులు చేతులు దులుపుకోవడం లేదు. ఉన్నంతలో విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడానికి అక్కడ సిబ్బంది శక్తివంచన లేకుండా పనిచేస్తున్నారు. ఉపాధ్యాయుల కొరత ఉంది. మొత్తం 26 మంది ఉపాధ్యాయులు అవసరముండగా కేవలం 16 మంది మాత్రమే ఉన్నారు. ఇక్కడ చదివిన పూర్వపు విద్యార్థులు ఉచితంగా విద్యాబోధన చేస్తున్నారు. ప్రతి తరగతికి నాలుగు సెక్షన్లు ఉన్నాయి. చదువులో వెనుకబడిన వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. పదోతరగతి విద్యార్థుల పట్ల అక్కడ పనిచేసే సిబ్బంది దీక్షతో పనిచేస్తున్నారు. మంచి ఫలితాలు సాధించాలనే తపనతో విద్యార్థులు, ఉపాధ్యాయుల పని ఉంటుంది. ఉదయం 8 గంటలనుండి రాత్రి 8 గంటల వరకూ క్లాసులుంటాయి. కేవలం బట్టీపట్టేందుకు కాకుండా సబ్జెక్ట్ మీద అవగాహన కల్గించేవిధంగా బోధన ఉంటుంది. నిరంతరం జనరల్ నాలెడ్జ్ మీద అవగాహన కల్పిస్తున్నారు. పత్రికలు చదివించడం, రోజువారీ మార్పులను అధ్యయనం చేయించడం వంటి కొత్తతరహా పద్ధతులను ఇక్కడ చూస్తాం. వరుసగా నాలుగేళ్ల నుండి ఈ పాఠశాల సాధిస్తున్న ఉత్తమ ఫలితాలను చూసి తల్లిదండ్రులు తమ పిల్లలను ఇక్కడ చదివించడానికి ఉత్సాహం చూపుతున్నారు. పైగా ప్రయివేటు పాఠశాలల్లో ఎల్‌కెజికి 10 నుండి 25వేల రూపాయలు వసూలు చేస్తున్నారు. పదోతరగతికీ అదే తరహా ఖర్చు అవుతోంది. దీంతో ప్రవేటు పాఠశాలకు ధీటుగా విద్యనందిస్తున్న కెఎన్‌ఆర్ పాఠశాలలో విద్యార్థులు ఇబ్బడిముబ్బడిగా వచ్చి చేరుతున్నారు. ఈ ఏడాడి సుమారు 100 మంది విద్యార్థులు కార్పొరేట్ పాఠశాలల్లో టీసీలు తీసుకొని ఇక్కడికొచ్చారంటేనే ఈ పాఠశాల ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు.

- పి.బాలకృష్ణ, నెల్లూరు.

ఇష్టపడి పనిచేస్తే మంచి ఫలితాలు



ఏదో జీతం తీసుకుంటున్నాం. పనిచేయాలని కాకుండా ఉపాధ్యాయ వృత్తిని ఇష్టపడిచేస్తే మంచి ఫలితాలొస్తాయని మా సిబ్బంది, విద్యార్థులు నిరూపిస్తున్నారు. ప్రతి ఏడాది మంచి ఫలితాలు సాధిస్తున్నాం. ఇంతటితో ఆగకుండా మరింత బాధ్యతగా పనిచేస్తాం. ఇక్కడ చదివిన అనేక మంది విద్యార్థులు ఉన్నత పదవుల్లో ఉన్నారు. కేవలం డాక్టర్, ఇంజనీర్ కావాలనే నేటి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తహతహలాడుతున్నారు. సమాజానికి ఉపయోగపడే వ్యక్తులను తయారుచేయాలనేది మా లక్ష్యం. ఇక్కడి సిబ్బంది సహాయసహకారాలతోనే ఇది సాధ్యమవుతుంది. విద్యార్థులతో క్రమశిక్షణ అంటూ కఠినంగా వ్యవహరించడం లేదు. ఏ విషయమైనా చెప్పాల్సిన రీతిలో చెబితే శ్రద్ధగా వింటారు. మేమూ అదే చేస్తున్నాము. మా విద్యార్థి సుధీర్ రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించాడు. అలాంటి వారు ఇంకా చాలామంది ఇక్కడ ఉన్నారు. మట్టిలోదాక్కున్న మణిక్యాలు ఇప్పుడిప్పుడే బయటకొస్తున్నాయి. వారిలో సేవాభావాన్ని నింపడం ద్వారా దేశం గర్వించదగ్గ విద్యార్థులుగా మార్చుతాం. ఇందుకు ప్రభుత్వం మరింత సహకారం అందిస్తే ఇంకా మంచి ఫలితాలొస్తాయి.

విజయ ప్రకాష్,

పాఠశాల ప్రధానోపాధ్యాయులు.





అంతర్జాలం (ఇంటర్నెట్)... ఇది మానవ గతినే మార్చిన మాయాజాలం. ప్రపంచాన్ని కుగ్రామంగా మార్చిన ఇంద్రజాలం. ఇంటర్నెట్ ఆవిర్భావంలో ప్రపంచవ్యాప్తంగా సమాచార విప్లవం ఆవిష్కృతమైంది. ఒకే ఒక్క క్లిక్‌తో ప్రపంచం మన గుప్పిట్లో ఉంటుంది. దీనికి నిదర్శనమే గత పదేళ్లలో వెబ్ యూజర్ల సంఖ్య 40 కోట్ల నుంచి 200 కోట్లకు పెరగడం. కాగా, సెల్‌ఫోన్ వినియోగిస్తున్న వారి సంఖ్య విశ్వవ్యాప్తంగా 530 కోట్లుంది. భవిష్యత్‌లో వీరే అత్యధిక వెబ్ యూజర్లు కానున్నారని ఒక అంచనా. తొలినాళ్లలో వ్యాపార సంబంధాల కోసం వినియోగించే వెబ్ ఇప్పుడు వ్యక్తిగత జీవితాల్లోకీ తొంగి చూస్తోంది. 2020 నాటికి 500 నుంచి 600 కోట్ల పరికరాలు.. అంటే మొబైల్ ఫోన్లు, పీసీలు, ల్యాప్‌ట్యాప్‌లు, ట్యాబ్లెట్ పీసీలకు వెబ్ దగ్గర కానుంది. అక్షరాస్యతను సాధించడంలోనూ, నాణ్యమైన ఆరోగ్య సేవలు అందుబాటులోకి తేవడంలోనూ, గ్రామీణులకు బ్యాంకు సేవలు దగ్గరకు చేయడంలోనూ వెబ్ దోహదం చేయనుంది. ప్రభుత్వంతోపాటు సంస్థల వ్యాపార విధానంలో మార్పు, అలాగే ఇంటర్నెట్ వినియోగంపై గుర్తింపు, నమ్మకం కలిగిస్తే సామాన్యులూ వెబ్‌కు చేరువవుతారని నిపుణుల అభిప్రాయం.

20 వసంతాల వరల్డ్ వైడ్ వెబ్

ఇంటర్నెట్ అంటే... ప్రపంచవ్యాప్తంగా అనుసంధానించబడిన కంప్యూటర్ల వ్యవస్థ (నెట్‌వర్క్). ప్రపంచంలోని అన్నిరంగాలకు సంబంధించిన అనేక సంస్థల కంప్యూటర్ వ్యవస్థల కలయికగా దీన్ని చెప్పవచ్చు. ఇరవయ్యేళ్ల క్రితం 1991, ఆగస్టు 6న మొట్టమొదటి వెబ్‌సైట్ ఆన్‌లైన్‌లో ప్రత్యక్షమైంది. వరల్డ్‌వైడ్ వెబ్‌ను కనుగొన్న టిమ్ బర్నర్స్ లీ తన ప్రాజెక్టు గురించి తొలి వెబ్ సైట్ www.w3.orgలో వివరించాడు. ఈ వెబ్‌సైట్ ఇపుడు info.cern.chగా కనిపిస్తుంది. మొట్టమొదటి వెబ్‌సర్వర్ అదే. అయితే 1992 నాటికల్లా 50 వెబ్‌సర్వర్లు పుట్టాయి. ఇపుడు వీటి సంఖ్య కోట్లలో ఉంటుంది. 'వరల్డ్‌వైడ్ వెబ్‌సైజ్ డాట్‌కామ్' లెక్క ప్రకారం 2011 ఆగస్టు 9 నాటికి వెబ్‌లో 19.18 బిలియన్ పేజీలున్నాయి. ప్రపంచ జనాభా కన్నా ఇది మూడు రెట్లు ఎక్కువ. అయితే వెబ్ ప్రారంభమైన తర్వాత తొలి రెండేళ్లూ రకరకాల బ్రౌజర్ అప్లికేషన్లను అభివృద్ధి చేశారు. 1992లో మొట్టమొదటగా ఓ ఫోటోను నెట్‌లో అప్‌లోడ్ చేశారు. 93 చివర్లో విండోస్, మ్యాక్ ఓఎస్‌లకు ఆ అప్లికేషన్లు అందుబాటులోకి వచ్చాయి. తొలి వెబ్ బ్రౌజర్ నెట్‌స్కేప్ నావిగేటర్.

1991లో అందుబాటులోకి వచ్చిన ఇంటర్నెట్‌కు 1969లోనే అంకురార్పణ జరిగింది. అమెరికా రక్షణ విభాగంలో మిలిటరీ పరిశోధనా కార్యాలయాలను, మిలిటరీ నిధులతో పరిశోధనలు జరుపుతున్న విశ్వవిద్యాలయాలను కలపడానికి ARPANET (అడ్వాన్స్డ్ రీసెర్చ్ ప్రాజెక్ట్స్ అడ్మినిస్ట్రేషన్ నెట్‌వర్క్) అనే వ్యవస్థను ప్రారంభించారు. Utah అనే ప్రదేశంలోని ఒక కంప్యూటర్‌ను, కాలిఫోర్నియాలోని మూడు కంప్యూటర్లను కలపడం ద్వారా ఏర్పడిన ఆ చిన్న నెట్‌వర్క్ వ్యవస్థే నేటి అధునాతన ఇంటర్నెట్‌కు మూలం.

1972లో ఆర్పానెట్‌లో రేటామ్లిన్‌సన్ గుర్తుని, యూజర్ నేమ్‌నీ అడ్రస్‌కు జోడించే దానికి గుర్తుగా వాడి ఇమెయిల్ సౌకర్యాన్ని తెచ్చాడు. ఒక కంప్యూటర్‌నుంచి మరో కంప్యూటర్‌లోకి వెళ్ళి పనిచేసుకొనే టెలినెట్ సౌకర్యాన్ని అందుబాటులోకి వచ్చిందీ 1972లోనే. 1973లో ఫైల్ ట్రాన్స్‌ఫర్ ప్రోటోకాల్ (ఎఫ్‌టిపి) సౌకర్యంతో ఒక కంప్యూటర్ నుంచి మరో కంప్యూటర్‌లోకి ఫైల్స్‌ను అప్‌లోడ్/డౌన్‌లోడ్ చేసే సౌకర్యం వచ్చింది.

1970 ప్రాంతాల్లోనే ఇంగ్లాండ్, మధ్య అట్లాంటిక్, దక్షిణ, పశ్చిమ రాష్ట్రాల్లో వగైరా ప్రాంతాల్లోని ప్రాంతీయ లైబ్రరీ కన్సార్షియంలు నెట్‌వర్కింగ్ కోసం చేతులు కలిపాయి. ఐతే 1981లో బిట్‌నెట్ అనే ఐబిఎం సంస్థ రూపొందించిన నెట్‌వర్క్ వాడుకలోకి రావడంవల్ల గేట్‌వేలు, ఇమెయిల్ వాడకం మొదలయ్యాయి. 1986లో అమెరికాలోని నేషనల్ సైన్స్ ఫౌండేషన్ 56 కెబిపిఎస్ వేగంతో పనిచేసే ఇంటర్నెట్ బ్యాక్‌బోన్ వ్యవస్థకై ఆర్థిక సాయం అందించింది.

మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎం.ఐ.టి)లో ప్రొఫెసర్‌గా పనిచేసిన బ్రిటీష్ శాస్త్రవేత్త టీమ్ బెర్నర్స్‌లీ 1989లో 'వరల్డ్ వైడ్ వెబ్'ను గురించిన తొలి ప్రతిపాదన చేశాడు. 1990 నాటికి దానికో రూపాన్నిచ్చి, డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ, హెచ్‌టిటిపి ప్రోటోకాల్స్‌ను రూపొందించి అమలులోకి తెచ్చాడు.

1992లో డెల్ఫి అనే తొలి వాణిజ్య, వ్యాపారాత్మక ఇంటర్నెట్ సేవలు అమెరికాలో ఆరంభమయ్యాయి. 1995 మేనాటికి ఇంటర్నెట్-వ్యాపారపరమైన పరిమితులు- అపోహలూ- అన్నీ తొలగిపోయాయి. అమెరికాలో ఎఓఎల్, ప్రొడిజీ, కంప్యూసర్వ్ లాంటివన్నీ ఆన్‌లైన్‌లోకి వచ్చాయి.

ఇండియాలో 1994లో తొలిసారిగా ప్రభుత్వరంగ కార్యాలయాలకు ఇంటర్నెట్ అందుబాటులోకి వచ్చింది. ఆ తర్వాతే ఇతర ప్రయివేటు సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఇంటర్నెట్ వాడకం విస్తృతం కావడంతో వెబ్

డిజైనింగ్, డాట్‌కామ్‌లు-కొత్త వ్యాపార అవకాశాలను తెచ్చాయి. నేడు మొబైల్ ఇంటర్నెట్ తాజా పరిణామం. అమెరికాలో చిన్నపాటి వ్యాపారం సైతం ఇంటర్నెట్ ఆధారంగానే పనిచేస్తోంది. నేడు 71% స్మాల్ బిజినెస్‌లో ఇంటర్నెట్ తప్పనిసరి అయింది.

కాలక్రమంలో ఎన్నెన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి. జరుగుతున్నాయి. విజ్ఞానం, వినోదం, వాణిజ్యం, వ్యాపారం- ఇలా అన్ని రంగాల్లో తనవంతు పాత్రను పోషిస్తోంది. వెబ్ మ్యూజిక్, వెబ్ టీవీ, వెబ్ బ్యాంకింగ్, ఇంటర్నెట్ కామర్స్, వెబ్ మ్యాగజైన్స్, ఇ గవర్నెన్స్, టెలికాన్ఫరెన్సింగ్, వీడియో కాన్ఫరెన్సింగ్, ఐపి ఫోన్, ఐపి విడియోఫోన్, వెబ్ చాటింగ్, మెసేజింగ్, వీడియో చాటింగ్, ఇ-షాపింగ్ సౌకర్యాలు, సోషల్ నెట్‌వర్కింగ్ వెబ్‌సైట్లు, బ్యాంకింగ్ పోర్టల్స్, ఇ-బుక్‌షాప్స్, ఆర్కీవ్‌లూ- ఇలా ఎన్నో విలక్షణ సౌకర్యాలొచ్చాయి.

2000నాటికి ప్రపంచంలో బ్రాడ్‌బ్యాండ్ సేవలు విస్తృతం కావడం, 2002నాటికి బ్లాగ్స్ అందుబాటులోకి రావడంతో ఇంటర్నెట్ వినియోగం మరింత పెరిగింది. వికీపీడియా లాంటి విజ్ఞాన సర్వస్వాలూ, యూట్యూబ్ వంటి ఉచిత వీడియో పోర్టల్స్ హిట్ అవడంతో, మన దేశంలో ఎన్నో టీవీ ఛానళ్లు ఇంటర్నెట్‌లో తమ కార్యక్రమాలను అందుబాటులోకి తెచ్చాయి. దాదాపు అన్ని తెలుగు న్యూస్ ఛానళ్లు నెట్‌లో చూడవచ్చు. అన్ని పత్రికలూ నెట్‌లో చదువుకోవచ్చు.

2009 నాటికి ప్రపంచంలో అత్యధిక ఇంటర్నెట్ యూజర్లుగా చైనీయులు ప్రథమ స్థానం ఆక్రమించగా, అమెరికన్లు రెండో స్థానం, జపనీయులు మూడో స్థానం, భారతీయులు నాలుగో స్థానం సంపాదించుకొన్నారు. 2009లో జుపిటర్ రీసెర్చి నిర్వహించిన సర్వే ప్రకారం 2011 చివరినాటికి ప్రపంచవ్యాప్తంగా 22% మంది ఇంటర్నెట్‌ని యాక్సెస్ చేస్తారట. అమెరికా 2011 చివరినాటికి ఆన్‌లైన్ యాక్సెసింగ్‌లో ప్రథమస్థానానికి చేరుకొంటుందనీ అంచనా వేశారు. ఆసియాలో 2011 చివరినాటికి దాదాపు 42% ఇంటర్నెట్ మీదే ఆధారపడనున్నారనీ నాటి అంచనాలు చెబుతున్నాయి.

సోషల్ నెట్‌వర్కింగ్, ఇ-మెయిల్, మొబైల్ ఇంటర్నెట్ వంటివి అందుబాటులోకి రావడంతో డిజిటల్ సమాచారం ఎన్నో రెట్లు పెరిగింది. ఈ డిజిటల్ సమాచారాన్ని పుస్తక రూపంలో ముద్రించి, ఒక దానిపై ఒకటి పేర్చుకొంటూ పోతే భూమినుంచీ ప్లూటోదాకా సుమారు పది వరసల్లో పేర్చవచ్చుంటున్నారు విశ్లేషకులు. వీటికితోడు విజ్ఞానం, వినోదం, వైద్యం వంటి రంగాల్లోని డేటాను సమాచారాన్నీ కూడా కలుపుకొంటే అయ్యే ఖర్చు దీనికన్నా రెండు రెట్లు పైమాటే నంటున్నారు. వర్చువల్ విశ్వవిద్యాలయాలు, ఇ-లెర్నింగ్ సెంటర్లు వస్తున్నాయంటే దీనికీ ఇంటర్నెట్టే ప్రాతిపదిక. ఇ-మెయిల్ నుంచి ఇ-గవర్నెన్స్ దాకా ఇంటర్నెట్ విస్తరించిందీ అంటే, మానవ జీవితాలపై దీని ప్రభావం ఏమేరకు పడిందనేది ఇట్టే తెలుస్తోంది. దాదాపు అన్ని రాష్ట్ర ప్రభుత్వాల్లోనూ ఆన్‌లైన్‌లో సేవలు అందుబాటులోకి వస్తున్నాయి.

- కె.ఎక్స్.రాజు

ఇంటర్నెట్‌లోని సమాచారాన్ని ముద్రిస్తే!

ఇంటర్నెట్ ప్రపంచంలోనే అతిపెద్ద సమాచార భాండాగారం. ఇందులోని సమాచారాన్నంతా ప్రింట్ చేస్తే....

- ఇంటర్‌నెట్‌లో వున్న సమాచారం అంతా అస్సలు గ్యాప్ ఇవ్వకుండా చదివినట్లయితే పూర్తి చేయడానికి 57వేల సంవత్సరాలు పడుతుంది. అలా కాకుండా రోజుకు ఓ పది నిమిషాలు మాత్రం చదివితే 82,19,088 సంవత్సరాల కాలం పడుతుంది.
- ఇంటర్‌నెట్‌లో సమాచారాన్ని ప్రింట్ తీయడానికి 45 మిలియన్ల ఇంక్ కాట్రిడ్జ్‌లు అవసరమవుతాయి. అదే ఇంక్ అయితే అయిదు లక్షల లీటర్లు అవసరమవుతుంది.
- అలా ప్రింట్ చేసి బైండ్ చేసిన పుస్తకం బరువు 1.2 బిలియన్ల పౌండ్ల బరువుండొచ్చు. పదివేల అడుగుల ఎత్తు వుండొచ్చు.
- ఇక ప్రింట్ చేయడానికి అవసరమైన పేపర్‌తో 700 చదరపు మైళ్ల వైశాల్యం వున్న భూభాగాన్ని కప్పేయచ్చు.
- ఒకవేళ కేవలం ఒక్క ఇంక్‌జెట్ ప్రింటర్‌తో కనుక ప్రింట్ చేయాలనుకుంటే 3,805 ఏళ్లు పడుతుంది.
- ఇంటర్‌నెట్ సమాచారం ప్రింట్ చేయడానికి అవసరమయ్యే కాగితం తయారీకి కనీసం 40వేల చెట్లు నరకాల్సి వుంటుంది.

ఈ డిజిటల్ సమాచారాన్ని పుస్తక రూపంలో ముద్రించి, ఒక దానిపై ఒకటి పేర్చుకుంటూ పోతే భూమినుంచి ప్లూటోదాకా సుమారు పది వరసల్లో పేర్చవచ్చు.

ఇంటర్నెట్ ఆవిర్భావ క్రమం!

1962: కంప్యూటర్లను అనుసంధానించి నెట్‌వర్క్‌గా ఏర్పాటుచేయాలనే ఆలోచన మసాచుసెట్స్‌కు చెందిన జె.సి.ఆర్.లిక్‌డైర్‌కి వచ్చింది. పాల్ బారన్ (రేండ్ సంస్థ) 'పాకెట్ స్విచింగ్' పరిజ్ఞానాన్ని రూపొందించాడు. దీంతో రెండు కంప్యూటర్ల మధ్య డేటాను చిన్న పాకెట్లుగా పంపే / అందే సౌకర్యం ఏర్పడింది.

1965: తొలిసారిగా టెలిఫోన్ లైన్ ద్వారా పంపే సౌకర్యం వచ్చింది.

1968: ఆర్పనెట్ అనే నెట్‌వర్క్ రూపకల్పన జరిగింది. దీంతో లాస్‌ఏంజెల్స్, శాంతా బార్బరాల్లోని యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా, స్టాన్‌ఫోర్డ్ రిసెర్చ్‌సంస్థ, యూనివర్సిటీ ఆఫ్ ఉథా - అనే నాలుగు సంస్థలను ఒకే నెట్‌వర్క్‌లో అనుసంధానం చేశారు.

1969: నెట్‌వర్క్ కంట్రోల్ ప్రోటోకాల్ (ఎన్‌సిపి) రూపకల్పన జరిగింది.

1972: ఇమెయిల్ సౌకర్యం ఆవిర్భవించింది. రేటోమ్లిన్‌సన్, తొలి ఇమెయిల్‌ని రూపొందించాడు.

1973: పాకెట్ స్విచింగ్ పరిజ్ఞానం బ్రిటన్, నార్వే దేశాలకు విస్తరించింది. టిసిపి/ ఐపి అనే పరిజ్ఞానం రూపొందింది.

1974: వింట్ సర్ఫ్, బాబ్‌కాన్ అనే ఇద్దరు 'ఇంటర్‌నెట్' అనే పదాన్ని తొలిసారిగా వాడారు.

1976: ఈథర్‌నెట్ ఆవిర్భావం. SATNET ఆరంభమైంది. అమెరికా, యూరప్‌లను కలిపిందీ నెట్‌వర్క్.

1979: యూస్‌నెట్, బిట్‌నెట్ సేవలు ఆరంభమైనాయి.

1982: ఎన్‌సిపి స్థానంలో టిసిపి/ ఐపి వాడుకలో కొచ్చింది. ఇంటర్నెట్-2 రూపకల్పన.

1989: 'వరల్డ్ వైడ్ వెబ్'ను గురించిన తొలి ప్రతిపాదన చేసిన టీమ్ బెర్నర్స్‌లీ.

1991: ఆగస్టు 6న మొట్టమొదటి వెబ్‌సైట్ ఆన్‌లైన్‌లో ప్రత్యక్షమైంది.

1992: మొట్టమొదటగా ఓ ఫోటోను నెట్‌లో అప్‌లోడ్ చేశారు.

అలా... మొదలైంది



కె. విశ్వనాథ్ ఇంటర్వ్యూ

తెలుగులో 'శుభసంకల్పం' (1995 - తమిళంలో 'పాశ వలై'గా అనువాదమైంది)తో, తమిళంలో కమలహాసన్ నటించిన 'కురుదిప్పునల్' (తెలుగులో 'ద్రోహి'గా అనువాదమైంది)తో నటుడిగా కెమేరా ముందుకు వచ్చాను. ఈ రెండూ కమలహాసన్ నటించిన చిత్రాలే! 'శుభసంకల్పం'కి ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం, కమలహాసన్‌లు ఇద్దరూ నిర్మాతలే! నిజానికి, ఆ చిత్రంలోని ప్రధానమైన రాయుడు పాత్రకు నేను రెండు పేర్లు సూచించాను. కానీ, నిర్మాతలిద్దరూ 'తరువాత చూద్దాం' అన్నారు. తీరా చివరికొచ్చేసరికి, 'ఆ పాత్ర నువ్వే వేస్తున్నావు' అని వాళ్ళిద్దరూ నా మీదే బాధ్యత పెట్టేశారు. నేను మొదట అంగీకరించలేదు. చివరకు అంగీకరించాల్సి వచ్చింది. అలా... సరదాగా నా నటజీవితం మొదలైంది.

(గత సంచిక తరువాయి)

'శంకరాభరణం'తరువాత మీరు సంగీత - నృత్య ప్రధాన చిత్రాలనే గిరిలో చిక్కుకుపోయారా?

నేను ఇష్టపూర్వకంగానే ఆ రకమైన ఇతివృత్తాలతో సినిమాలు తీస్తున్నాను. కాబట్టి చిక్కుకుపోవడమనే భావన ఎక్కడుంది! సంగీత - నృత్య ప్రధాన చిత్రాల మీదే దృష్టి నిలుపుతున్నాననే మాట నిజం. ఒకరకంగా నాకు ఆ రకమైన ఇతివృత్తాల మీద ప్రేమ, వ్యామోహం పెరిగాయన్నది అక్షరాలా నిజం. 'శంకరాభరణం' తీశాక, మన సంగీతం, సంప్రదాయం గురించి నేను చూపింది ఒక చిన్న నీటి బొట్టేననీ, ఇంకా చూపాల్సింది అనంత సాగరమంత ఉందనీ నాకు అర్థమైంది. అందుకే, నాకు చేతనైనంత మేర నా చిత్రాల్లో అవి చూపాలని నిశ్చయించుకున్నాను.

కానీ, పాతికేళ్ళుగా మీరు సంగీత, నృత్య ప్రధాన కథల ఫార్ములా నుంచి బయటపడడం లేదనే విమర్శకు ఏమంటారు?

(నవ్వేస్తూ...) అది మంచి విమర్శే! కువిమర్శేమీ కాదు! ఒకే బాటకు కట్టుబడి ముందుకు సాగుతూ, ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తున్నందుకూ, విజయాలు సాధించినందుకూ నేను గర్విస్తున్నా! త్యాగరాజ స్వామి శ్రీరాముడి మీద కీర్తనలు రాశారు. త్యాగయ్య దగ్గరకు వెళ్ళి, 'మీరు ఎప్పుడూ శ్రీరాముడి మీదే పాటలు రాస్తారేమిటి? వేరే దేవుడి మీద రాయవచ్చుగా?' అని అడిగితే ఎలా? రకరకాల సినిమాలు తీసేవాళ్ళు ఎంతోమంది ఉన్నారు కదా! వాళ్ళను అలా తీయనివ్వండి. మన సంగీతం, సంప్రదాయాల నేపథ్యంలో నా మానాన నన్ను పోనివ్వండి.

మీ సంగీత, నృత్య ప్రధాన చిత్రాల ఇమేజే మీకు శాపంగా పరిణమించిందా?

(గంభీరంగా...) అలా అనుకోవడం లేదు. ఒకవేళ అలా శాపమైనా, బాధపడను. సంగీత, నృత్య ప్రధాన చిత్రాలే తీస్తా. బెజవాడలోని 'బాబాయ్ హోటల్' ఇడ్లీ లాగా, నేను ఈ ఇడ్లీయే చేస్తాను. ఎవరైనా, ఏదైనా అననివ్వండి. ఇది నా శైలి. అంతే! అయినా, ఒకే ఫార్ములాతో ఆరేడు చిత్రాలు తీయడానికి ఎంత నేర్పుండాలి! అసలైనా, మన సంగీత, సాహిత్య, నృత్యాలకు మనమెంత చేసినా, ఇంకా ఎంతో మిగిలే ఉంటుంది. ఇలాంటివి తెరకెక్కించడానికి ఒక జన్మ చాలదు. నేనొక్కణ్ణే చాలను. ఒకటి కాదు, ఇరవై జన్మలెత్తినా - మన సాహిత్యంలో, సంగీతంలో వెయ్యో వంతును కూడా పూర్తిగా వెలికి తీయలేం. అయినా, ఈ కృషిలో నేను బలైపోయినా ఫరవాలేదు. అమరుడినైపోతా!

ఏమైనా, ప్రతిసారీ అదే కోవలో చిత్రాలు తీయడమంటే...

(మధ్యలోనే అందుకుంటూ...) చూడండి. సంగీతాన్ని ఒక క్యాన్వాస్‌గా తీసుకున్నా. అదే క్యాన్వాసు మీద ఎప్పటికప్పుడు కొత్తగా వేర్వేరు బొమ్మలు గీస్తున్నా. అది ఓ సవాలు. ప్రతిసారీ ఒకే నేపథ్యం తీసుకొని, దాని చుట్టూ ఓ కొత్త కథ చెప్పడం ఎంత కష్టమో ఆలోచించండి. నిజానికి, 'శంకరాభరణం' ముందు నేను తీసిన చిత్రాల్లో కూడా మంచి సంగీతం, పాటలు ఉన్నాయి. తెలుగులో చక్కటి సాహిత్యం రాసే రచయితలున్నారు. వాళ్ళతో మంచి పాటలు రాయించుకొని, శాస్త్రీయ సంగీత ఛాయల్లో బాణీలు చేయించుకుంటూ వచ్చాను. ఇవాల్టికీ, టీవీ ఛానళ్ళలో వచ్చే 'పాడుతా తీయగా' లాంటి సంగీత ప్రతిభాన్వేషణ కార్యక్రమాల్లో గెలవడానికి, నూటికి 80 మంది మా పాటలే పాడుతుంటారు *(చిరు గర్వంతో కూడిన చిరునవ్వు..)*.

సమకాలీన చిత్ర పరిశ్రమ, దర్శకుల గురించి మీ అభిప్రాయం?

ఇవాళ ప్రతి ఒక్కరికీ తమవైన శక్తి సామర్థ్యాలున్నాయి. కానీ, ఈ రోజున సినిమా ఒకరి దృక్పథం మీదో, ఆలోచనా సరళి మీదో ఆధారపడి పోవడం లేదు. నూటికి 90 మంది ఇవాళ సినిమా ఓ వాణిజ్య ఉత్పత్తి అనుకుంటున్నారు. కళాత్మక సృజన, కళాఖండం అనుకోవడం లేదు. ఒక్కో సినిమాకూ రూ. 40 కోట్లు ఖర్చు పెట్టి తీస్తున్నప్పుడు, మనం ఖర్చు పెట్టినదెంత, మనకు వసూళ్ళు వస్తున్నదెంత అన్నదే ప్రధాన సూత్రంగా తయారైంది.

మీ సమకాలీన దర్శకుల్లో మీరు ప్రత్యేకించి ఆరాధించేవారు? ఎవరిని మీరు పోటీదారులుగా, ప్రత్యర్థులుగా భావించేవారు?

నాకు కె. బాలచందర్, బాపు అంటే అపారమైన భక్తి, గౌరవం. ఒక్కొక్కరి దగ్గర కనీసం వారం రోజులైనా సహాయకుడిగా పనిచేయాలని నా కోరిక. ఇది నిజంగా మనస్సులో నుంచి అంటున్న మాట! ఆ సంగతి వారికి సభాముఖంగా కూడా తెలియజేశాను. వాళ్ళ దగ్గర ఉంటూ, వారు పని చేసే పద్ధతిని తెలుసుకోవాలని నాకు ఎప్పుడూ ఉంది. దర్శకత్వంలో ఫలానా వాళ్ళ కన్నా గొప్పగా తీయాలనే పోటీ నాకెప్పుడూ లేదు. అసలు ఆ ఆలోచన ఉంటే, మన పని మనం చేయలేం. చిత్తశుద్ధితో అనుకున్నది తీయడం మీదే నా దృష్టి అంతా! అంతే తప్ప అవార్డుల కోసమో, రివార్డుల కోసమో నేనెప్పుడూ సినిమా తీయలేదు.

ఇటీవల దర్శకత్వం బాగా తగ్గించారు! శారీరక శ్రమ తగ్గించుకోవాలనా? మీ తరహా చిత్రాలు ఈ కాలానికి సరిపోవనా?

దర్శకత్వం వహించాల్సిందిగా ఇప్పటికీ నాకు ఎన్నో అవకాశాలు వస్తున్నాయి. అయితే, నేనే చటుక్కున ఓ నిర్ణయం తీసుకోవడం లేదు. మోకాళ్ళ నొప్పులు తప్ప, శారీరకంగా నేనిప్పటికీ దృఢంగానే ఉన్నాను. అయితే, దర్శకత్వం చేయకుండా రిలాక్స్

అవ్వాల్సిందిగా ఇంట్లో వాళ్ళు గోల పెట్టేస్తున్నారు. ఇప్పటికి 45 ఏళ్ళుగా దర్శకత్వ శాఖలో విసుగూ విరామం లేకుండా పని చేశాను. పెళ్ళాం బిడ్డలు, ఇంటి వ్యవహారాలు పట్టించుకోకుండా పనిలో మునిగిపోయాను. ఈ జీవన సంధ్యా సమయంలోనైనా కాస్త విశ్రాంతిగా కూర్చొని, కుటుంబంతో సరదాగా కాలక్షేపం చేయాలని అనిపిస్తూ ఉంటుంది. ఇక, ఈ కాలంలో *'శంకరాభరణం'* లాంటివి తీస్తే పోవని కొందరంటారు. కానీ, నేను అది నమ్మను. మనం చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తే, దానికి ఫలితం లభించి తీరుతుంది. అంతే తప్ప, ఈ కాలానికి ఫలానా రకం సినిమాలే తీయాలంటే నేను నమ్మను.



'శంకరాభరణం'లో సోమయాజులు

జంధ్యాల, మహదేవన్, వేటూరి - ఇలా మీ బృందంలోని వారందరూ ఒక్కరొక్కరుగా భౌతికంగా దూరమవడం కూడా దర్శకత్వంలో మీ జోరు తగ్గడానికి కారణమైందా?

చూడండి. నేనెప్పుడూ ఒక టీమ్‌ను పెట్టుకొని, ఆ టీమ్‌తో సహా వచ్చి పని చేస్తానంటూ నిర్మాతలకు నిబంధన పెట్టలేదు, పెట్టను. నేను దర్శకత్వం చేపట్టిన సినిమా తాలూకు కంపెనీని మాతృసంస్థగా పెట్టుకొని, పని చేస్తున్న సాంకేతిక నిపుణులతోనే నిరభ్యంతరంగా నా చిత్రంతో పనిచేశాను. అయితే, జంధ్యాల, వేటూరి, కె.వి. మహదేవన్ లాంటి మహానుభావులతో కలసి పనిచేస్తున్నప్పుడు మాది ఓ విడివడని బంధం అని అనుకున్నారు. *(తాత్వికంగా...)* వాళ్ళు ఒక్కొక్కరే భౌతికంగా కనుమరుగవడం నిజంగా పెద్ద లోటే! కానీ, ప్రపంచం ఎవరి కోసమూ, దేని కోసమూ ఆగకుండా ముందుకు సాగిపోతూ ఉంటుంది.

45 ఏళ్ళ దర్శకత్వ జీవితంలో సాంఘికాలకే పరిమితమయ్యారేం? జానపద, పౌరాణిక, చారిత్రకాలు తీయలేదేం?

నిజం చెప్పాలంటే, భక్తి రస ప్రధాన చిత్రాలు, పౌరాణికాలు తీయడానికి వాటి మీద నాకు అవగాహన లేదు. ఇది నేను నిజాయతీగా చెబుతున్న మాట! అందుకే, అవి నేను ప్రయత్నించలేదు. 'శంకరాచార్య', 'బుద్ధ' చిత్రాలు తీయాల్సిందిగా నాకు పెద్ద పెద్ద కంపెనీల నుంచి అవకాశాలు వచ్చినా, అంగీకరించలేదు.

పరిశ్రమలో ఆర్థికంగా కానీ, ప్రభుత్వం నుంచి హార్దికంగా కానీ మీకు రావాల్సినంత గుర్తింపు వచ్చిందంటారా?

నా సినిమాలన్నీ పేరు ప్రతిష్ఠలు, అవార్డులు తెచ్చినవే. అయితే, నా సహచరులతో పోలిస్తే, వాళ్ళ సంపాదనలో పదో వంతు కూడా నేను సంపాదించలేదు. ఇవాళ కోట్ల కొద్దీ పారితోషికాలు తీసుకుంటున్న దర్శకులతో పోలిస్తే, వాళ్ళ ఆర్జనలో 50వ వంతు కూడా నాకు లేదు. అలాగే, ప్రభుత్వం నుంచి నాకు వ్యక్తిగతంగా ఇప్పటి దాకా వచ్చింది - ఒక్క 'పద్మశ్రీ' గౌరవమే! తెలుగువాళ్ళకు ఉన్న తెగులు ఏమిటంటే - మన ప్రతిభను మనం గుర్తించం. కనీసం గుర్తించడానికి కూడా పాటుపడం. 'ఫలానా మనిషి మనకు ఉన్నాడు' అని చెప్పడానికి కూడా సిగ్గుపడిపోతుంటాం. అందుకే, మనకు రావాల్సినవి కూడా రావు. అథవా వచ్చినా, మనవాళ్ళల్లోనే అడ్డు పడేవాళ్ళూ ఉన్నారు.

దర్శకత్వం నుంచి నటన వైపు కూడా మీరు విస్తరించడానికి ప్రత్యేక కారణం?

తెలుగులో *'శుభసంకల్పం'* (1995 - తమిళంలో 'పాశవలై'గా అనువాదమైంది)తో, తమిళంలో కమలహాసన్ నటించిన 'కురుదిపునల్' (తెలుగులో 'ద్రోహి'గా అనువాదమైంది)తో నటుడిగా కెమేరా ముందుకు వచ్చాను. ఈ రెండూ కమలహాసన్ నటించిన చిత్రాలే! 'శుభసంకల్పం'కి ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం, కమలహాసన్‌లు ఇద్దరూ నిర్మాతలే! నిజానికి, ఆ చిత్రంలోని ప్రధానమైన రాయుడు పాత్రకు నేను రెండు పేర్లు సూచించాను. కానీ, నిర్మాతలిద్దరూ 'తరువాత చూద్దాం' అన్నారు. తీరా చివరికొచ్చేసరికి, 'ఆ పాత్ర నువ్వే వేస్తున్నావు' అని వాళ్ళిద్దరూ నా మీదే బాధ్యత పెట్టేశారు. నేను మొదట అంగీకరించలేదు. చివరకు అంగీకరించాల్సి వచ్చింది. అలా... సరదాగా నా నటజీవితం మొదలైంది.

నటుడిగా కూడా మీకు మంచి పేరే వచ్చింది!

(చిరునవ్వు నవ్వుతూ...) అది అదృష్టమో, భగవంతుడి దయో నాకు తెలియదు కానీ, నేను నటన ప్రారంభించిన వెంటనే అందరూ 'కొత్త ఎస్వీ రంగారావులా ఉన్నా'నన్నారు. ఎస్వీయార్ లాగా ఉన్నాననీ, సీనియర్ మోస్ట్ డైరెక్టర్‌ననే భయం, భక్తితోనూ, నాకు తగిన మంచి పాత్ర ఉంటే నన్ను నటించమని అడుగుతున్నారు. మొత్తం మీద అలా నా జీవితంలో రెండో అధ్యాయాన్ని నటుడిగా ప్రారంభించాను. నటుడిగా నిలదొక్కుకున్నాను. *'కలిసుందాం...రా!'* చిత్రంలో నటనకు నంది అవార్డు అందుకున్నాను.

దర్శకుడిగా, నటుడిగా ఇంతటి పేరు ప్రతిష్ఠలు, అవార్డులు రావడం థ్రిల్ అనిపించదా?

నిజం చెప్పాలంటే, నా కెరీర్‌ను చూసుకున్నప్పుడు వీటి గురించి థ్రిల్ ఎప్పుడూ లేదు. నిజం చెబుతున్నాను - దర్శకుడిగా నా మొదటి సినిమా పోస్టర్ చూసినప్పుడు కూడా నాకేమీ అనిపించలేదు. దర్శకుడిగా అయిదేళ్ళు వరుసగా నందులు పొందాను. అప్పుడూ థ్రిల్ అనిపించలేదు. జీవితంలో ప్రతి దానికీ కాలమే నిర్ణేత అని నేను గట్టిగా నమ్ముతాను. అప్పగించిన, చేపట్టిన పనినీ, ఉద్యోగాన్నీ సమర్థంగా నిర్వహించడానికి మాత్రం కృషి చేశాను, చేస్తున్నాను.

దర్శకుడిగా ఇతరులకు నటించి చూపడం వేరు. నటుడిగా మీరే నటించడం వేరు కదా!

నా చిత్రాలకు స్క్రిప్టు రాసుకొనేటప్పుడు వేరు వేరు పాత్రలు సృష్టించిన అనుభవం నాకుంది. కాబట్టి, నటుడిగా నాకిచ్చిన పాత్ర స్వరూప స్వభావాలను ఆకళింపు చేసుకొని, కెమేరా ముందు చూపడమే నటుడిగా నేనిప్పుడు చేస్తున్న పని. అయితే, ఒక ముఖ్య విషయం నేను ఆచరిస్తుంటాను. వేరొకరి చిత్రంలో నటుడిగా సెట్స్ మీదకు వెళ్ళినప్పుడు, నేను నటుణ్ణే తప్ప, దర్శకుణ్ణి కాదనే విషయం బాగా గుర్తుంచుకుంటాను.

నటుడిగా, దర్శకుడిగా మీకు సంతృప్తి లభించిందా? మీ ప్రస్థానం పట్ల ఈ 82వ పడిలో మీరు సంతృప్తిగా ఉన్నారా?

ఒక సగటు మనిషిగా నేను సంతృప్తిగా ఉన్నాను. కానీ, ఓ సృజనశీలిగా మాత్రం నాకు సంతృప్తి లేదు. అసలు సిసలు సృజనశీలికి ఎప్పుడూ సంతృప్తి ఉండదు. సృజనాత్మక కళాకారుడు నిత్యం అసంతృప్తిలోనే బతకాలి. లేదంటే జీవితంలో ఎదుగుదల అక్కడితో ఆగిపోతుంది. సృజనాత్మక కృషికి ఫుల్‌స్టాప్ అసలే ఉండదు. ఆ కృషిలో మధ్య మధ్యలో వచ్చేవి, సాధించేవన్నీ ఆ క్షణానికి సంతృప్తినిచ్చే పరిమితమైన విజయాలే!

మీరు దర్శకత్వం వహించిన చిత్రాల్లోని పాటలు ఉత్తమ విలువలతో మళ్ళీ మళ్ళీ వినాలనిపిస్తాయి. కారణం?

మొదటే చెప్పుకున్నట్లు సౌండ్ రికార్డిస్టుగా వాహినీ స్టూడియోలో పనిచేసినప్పుడు నాకు కూడా సాహిత్యపు వాసనలు అబ్బాయి. సాహిత్యాన్ని సాంకేతిక విలువలు మింగేయకుండా జాగ్రత్తపడుతూ పాటలు, రికార్డింగ్ ఉండేలా చూడడం అలవడింది. సాహిత్యం బాగా వినపడుతూ, వాద్యాలు దానికి సహాయకంగా ఉండాలనే అప్పటి ఆ పద్ధతిలో చెవులకు శిక్షణనివ్వడం వల్లనో ఏమో, ఆ తరువాత నే తీసిన ఏ సినిమాలోనైనా సంగీత, సాహిత్య విలువలకు పెద్ద పీట వేశాను.

ఏమైనా, సంగీతానికీ, మీకూ అవినాభావ సంబంధం ఉన్నట్లుంది!

సంగీతానికీ, నాకూ అనుబంధం ఓ తాత గారికీ, ఓ మనుమడికీ ఉండే బంధం లాంటిది. సంగీత దర్శకులు తాతలైతే, నేను మనుమణ్ణి. నేను ఏదైనా సందేహం వ్యక్తం చేస్తే, వాళ్ళు సానుభూతితో ఆలోచించేవారు. సహనంతో వివరించేవారు. తృప్తికరంగా పాట వచ్చేవరకూ శ్రమించేవారు. ఏమైనా, సందర్భానికి తగ్గట్లు సంగీతం ఉండాలని నా భావన. అలాంటి సంగీతం అచ్చం టంకంలా పడుతుంది - అందరికీ!

(మరిన్ని వివరాలు పైవారం)

ఇంటర్వ్యూ: **రెంటాల జూనియర్**

కెరటాలపై తేలిపోతూ...



ఇజ్రాయెల్ పేరు వినగానే అందరికీ గుర్తొచ్చేది యుద్ధం, తుపాకీ గుండ్ల మోతలు, అభద్రతా భావంతో మగ్గే నగర ప్రజలు. దీనికి మరో చరిత్ర కూడా ఉంది. అదే క్రీస్తు జననం, మరణం, క్రైస్తవ మత విస్తరణ. ఇలా రెండు పార్శ్వాలు కనిపించే దేశంలో ఓ పక్క ఆధ్యాత్మిక భావనలతో దైవ ప్రార్థనలు చేసే వారు కనిపిస్తుంటే, మరో పక్క అడుగడుగునా భద్రతాదళాలు కనిపిస్తాయి. ఇవన్నీ ఒక ఎత్తైతే సాగరతీరంలోని కెరటాలతో సయ్యాటలు... ఆ దేశ పర్యటనలో మరపురాని అనుభవాలుగా మిగిలిపోతాయి.

హైదరాబాద్ నుండి టెల్అవీవ్‌కు నేరుగా విమానాలు లేవు. ముంబాయి నుండి ఇస్తాంబుల్ (టర్కీ)కి వెళ్లి అక్కడ్నుండి టెల్అవీవ్‌కు వెళ్లాలి. మొత్తం 12 గంటల ప్రయాణం. హైదరాబాద్ నుండి అక్కడికి చేరుకోవాలంటే 16 గంటలు పడుతుంది. ఎంతో చారిత్రక ప్రాధాన్యత ఉన్న దేశమది. మన దేశ సైనికాధికారులు కొందరు శిక్షణకోసం ఇజ్రాయెల్‌కి వెళ్తారట.

అక్కడ విశాలమైన రోడ్లు, అత్యాధునిక సిగ్నలింగ్ వ్యవస్థ ఉంది. అక్కడి వాళ్లు ట్రాఫిక్ సిగ్నల్స్ చక్కగా పాటిస్తారు. ఇజ్రాయెల్‌లో ప్రతి శనివారం పవిత్ర దినం. దీన్ని వారు షబ్బాత్ అంటారు.

నేలపై విమానం

టెల్అవీవ్ నుండి జెరూసలెం వెళ్లడానికి గంటంబావు ప్రయాణం చేయాలి. అక్కడికి ప్రభుత్వ బస్సులు కూడా ఉంటాయి. వాటిని చూస్తే అవి బస్సుల్లా, నేలపై నడిచే విమానాల్లా అనుకోవాల్సిందే. వాటి వేగం కూడా అంతే, విమానాల్లా రోడ్డుమీద దూసుకెళ్లిపోతుంటాయి. బస్సు టెల్అవీవ్‌లో బయలుదేరిన దగ్గర్నుండి జెరూసలెం చేరేంతవరకూ ఎక్కడా ఆగకుండా అదే వేగంతో వెళ్తుంది. మొత్తం ఎయిర్ కండీషన్డ్ వోల్వో బస్సులు. ఇక బస్టాండు విమానాశ్రయంలాగే విశాలంగా ఉంది. అక్కడ అడుగడుగునా భద్రతా సిబ్బంది, పోలీసులు కనిపిస్తారు. మన గుర్తింపు కార్డు, పాస్‌పోర్టు చూపించాకే బస్టాండులోకి ప్రవేశం ఉంటుంది. ఎక్కడికక్కడ సీసీ కెమేరాలు అమర్చారు. మన చేతిలోని బ్యాగులను సైతం స్కాన్ చేస్తారు.

మరో త్రివేణీ సంగమం

జెరూసలెంలో క్రీస్తును శిలువ వేసిన ప్రదేశం, దానికి దగ్గర్లోనే క్రీస్తు సమాధి ఉంది. అది చాలా సున్నితమైన ప్రాంతం. ఎటుచూసినా పోలీసులే కనిపిస్తారు. ఎందుకంటే అక్కడ ఒక పక్క చర్చి.. దానికి దగ్గర్లోనే యూదుల ఆలయం, మరోపక్క మసీదు ఉన్నాయి. ఈ మూడు ప్రార్థనా మందిరాలు దగ్గరదగ్గర్లో ఉండడంతో ఏ క్షణంలో ఏమౌతుందోననే భయం అక్కడి వారిని వెన్నంటే ఉంటుంది.

అక్కడ ఒకవైపు ముస్లిములు నమాజు చేస్తుంటారు. మరోవైపు క్రైస్తవులు జీసస్‌ని ప్రార్థిస్తుంటారు. ఒంకోవైపు యూదుల ఆరాధనలు.. ఈ మూడింటిని చూసిన తర్వాత ఇది మరో త్రివేణీ సంగమం అనిపిస్తుంది.

క్రీస్తును శిలువ వేసిన ప్రదేశం ఓ పెద్ద కొండమీద ఉంది. అక్కడికి వెళ్లాలంటే ఓ కిలోమీటరు కంటే ఎక్కువ దూరమే నడవాలి. అక్కడ చాలా దుకాణాలున్నాయి. వెళ్లే దారిలో సమాచారాన్నిచ్చే ఎలాంటి శిలాఫలకాలూ ఉండవు. అక్కడికి అరమైలు దూరంలోనే క్రీస్తును సమాధి చేసిన ప్రదేశం ఉంది. సమాధిని చూసిన తర్వాత ఆయన జీవితమంతా కళ్లముందు కదులుతుంది.

ఆ తర్వాత చూడాల్సిన ప్రదేశం వెస్టర్న్‌వాల్. ఆ గోడకి తల ఆనించి ఏది కోరుకుంటే అది నిజమౌతుందట!

నీటిపై తేలినట్టుందే..

మృత సముద్రం (డెడ్‌సీ) ఇజ్రాయెల్‌కు తూర్పువైపు జోర్డాన్ సరిహద్దులో ఉంది. ఈ సముద్రపు నీళ్లలో లవణాలు, ఆయిల్ సల్ఫర్లూ అధిక శాతం ఉండడం వల్ల ఈ నీళ్లల్లో ఏ ప్రాణీ బతకలేదు.

ఇక్కడి నీళ్లల్లో మనుషులు మునిగిపోరు! గాలితో నిండిన బంతిలా నీటిపై తేలుతారు. కాబట్టి ఈత రానివాళ్లు కూడా ఈ సముద్రపు నీళ్లల్లో నిర్భయంగా స్నానానికి దిగొచ్చు.

నీళ్లల్లో నడుస్తున్నంతసేపూ ఏమీ అనిపించదు. ఈత కొట్టడానికని నీళ్లపై బోర్లా పడుకుంటే మన ప్రమేయం లేకుండానే నీళ్లపై తేలిపోతాం. అలా నీటిపై తేలుతూ చేతులు ఆడిస్తే పడవలా ముందుకు వెళ్తుంది శరీరం. సముద్రపు కెరటాల పైనుండి వచ్చే మలయమారుతం లాంటి చల్లటి గాలులను ఆస్వాదించే మనసుండాలే గానీ ఎంత సేపైనా అలాగే కూర్చోవాలనిపిస్తుంది.



మరో విషయమేంటంటే ఎక్కడైనా సరే సముద్రం ఒడ్డున ఇసుక తిన్నెలు ఉంటాయి. కానీ ఇక్కడ బురద మట్టి ఉంది. ఈ మట్టిని ఒంటికి పూసుకుంటే చర్మవ్యాధులు పోతాయని అక్కడివారు చెప్తారు. అందుకే ఇక్కడికి వచ్చిన పర్యాటకులంతా ఒంటికి బురద పూసుకుని అరగంట తరువాత సముద్రంలో స్నానం చేస్తారు. అంతే కాదు. ఇజ్రాయెల్లోని కొన్ని ఔషధ తయారీ సంస్థలు ఈ బురద మట్టినే చర్మవ్యాధి మందులకు ముడి సరుకుగా ఉపయోగిస్తాయట! కొన్ని రకాల సబ్బుల తయారీలో కూడా దీన్ని వాడుతున్నారట.

అడుగడుగునా భద్రత...

ఇజ్రాయెల్లో ప్రతి చోటా భద్రతా దళాల తనిఖీలే. బస్టాండుల దగ్గర్నుంచి హోటళ్ల వరకూ భద్రత విషయంలో పక్కాగా ఉంటారు. హోటల్లో మనం తీసుకున్న గది నుంచి బయటకు వచ్చి మళ్లీ లోపలికి వెళ్లాలంటే సెక్యూరిటీకి రూమ్ కార్డు చూపించాలి. బయటివారిని హోటల్లోకి అనుమతించరు. ఇక, విమానాశ్రయంలో భద్రతాధికారులు ప్రశ్నల వర్షం కురిపిస్తారు. ఎందుకొచ్చారు? ఎక్కడికి వెళ్లారు? ఈ బ్యాగు మీరే తెచ్చారా? లగేజ్ ఎవరు సర్దారు?.. ఇలాంటి ప్రశ్నలు ఉంటాయి. ఎవరైనా ఒకవేళ అబద్ధం చెప్పారంటే వాళ్లపని అయిపోయినట్టే. ప్రస్తుతం ప్రపంచాన్ని భయపెడుతున్న ఉగ్రవాదం ఫలింగానే ఇన్ని తనిఖీలు కాబోలు అనిపిస్తుంది.

ఇంకొన్ని...

ఈ దేశంలో సుమారు ముప్పైశాతం సారవంతమైన భూమి ఉంది. వ్యవసాయ పద్ధతులు కూడా అధునాతనంగా ఉన్నాయి.

వర్షపాతం తక్కువగా వుండడం వల్ల అక్కడి వాళ్లు ఉన్న నీటినే చాలా జాగ్రత్తగా ఉపయోగించుకుంటారు. భోజనంలో రొట్టె, అన్నం, కూరగాయల వంటలూ ప్రత్యేకం.

వజ్రాలు కోయడం, పాలిషింగ్‌లో ఇజ్రాయెల్ వాళ్లు సిద్ధహస్తులు. ఈ దేశం ఎగుమతుల్లో 22 శాతం వజ్రాలే ఉంటాయి. ★



తెలుపు, ఎరుపు, పసుపు రంగు మట్టి సహజసిద్ధంగా తయారు కావడం అక్కడి ప్రత్యేకత. అక్కడున్న కోనేటికీ ఓ విశిష్టత ఉంది. అదేంటంటే సూర్యకిరణాలు ఆ కోనేట్లో పడవు. చుట్టూ చీకటి. ఆ కోనేటి లోతెంతో తెలియదు. మొసళ్లు, కొండచిలువలు ఏవైనా ఉన్నాయేమో కూడా తెలియదు.

తిరుమల నామాలగెవి చూద్దామా!

మా కుటుంబం విహారయాత్రలకు వెళ్లడం చాలా అరుదు. ఎప్పుడో మూడేళ్ల క్రితం అక్కవాళ్లతో కలిసి ఊటీ అందాలను, మైసూరులో దసరా వేడుకలను చూశాం. మళ్లీ ఇన్నాళ్లకి తిరుపతికి కూతవేటు దూరంలోని తిరుమల నామాలగెవి చూడాలనుకున్నాం. మా కుటుంబం, మా చెల్లి వాళ్ల కుటుంబం, సమీప బంధువు మణి ఏడాది బిడ్డతో కలిసి మొత్తం పది మందిమి బయల్దేరాం. శనివారం సాయంత్రం తిరుమలకు వెళ్లి రాత్రికి అక్కడే బస చేశాం. ఆదివారం ఉదయం పదిన్నరకు నామాలగెవికి బయల్దేరాం. అప్పటివరకు మేం వెళ్లాలనుకున్న ప్రదేశం ఎంత దూరంలో ఉందో, ఎటువైపు ఉందో తెలీదు. ఆ ప్రాంతాన్ని చూపించడానికి టిటిడిలో పనిచేసే నలుగురు మాకు తోడుగా వచ్చారు.

అడవి లోపల ఐదు కిలోమీటర్ల దూరంలో ఉంది నామాలగెవి. ఆ చుట్టుపక్కల జనసంచారమనే ప్రశ్నే లేదు. చిన్నపిల్లలతో అటవీ మార్గంలో వెళ్లడమంటే ఒకింత ఒళ్లు గగుర్పొడిచే విషయమే. అయినా సాహసం చేశాం.

తిరుమల ఘాట్‌లో (దిగేదారి) అక్కగార్ల గుడి దగ్గర్నుండి నడుచుకుంటూ వెళ్లాలి. తినుబండారాలు, మంచినీళ్ల బాటిళ్లు తీసుకుని అక్కడినుంచి అవ్వాచారికోనవైపు మెట్లెక్కడం ప్రారంభించాం. మెట్లు చూసేసరికి అంతా మెట్లే ఎక్కాలేమోనని భయమేసింది. ఎందుకంటే నాకు ఆయాసం ఉంది. రొప్పుతూనే అరకిలోమీటరు దూరం మెట్లెక్కాం. కొంత దూరం నడిచిన తర్వాత నేలంతా చదునుగా యూకలిప్టస్ ఆకులతో నిండిపోయి ఉంది. దాదాపు మూడు కిలోమీటర్లు అడవిలో నడిచాం. ఆ ప్రాంతమంతా ఎంతో సుందరంగా, పచ్చదనంతో ఆహ్లాదపరిచేలా ఉంది. అదంతా టిటిడి అటవీ కార్మికుల శ్రమ ఫలితమేననిపించింది. వెళ్లే మార్గమంతా కొంత దూరం కరివేపాకు, ఈత, నేరేడు, సపోటా చెట్లు కనిపించాయి. మధ్య మధ్యలో ఎత్తయిన బండలూ ఉన్నాయి. ఇంకో కిలోమీటర్ దూరం కిందికి దిగితే నామాలగెవి వస్తుందట. అక్కడ్నుండి దారంతా సన్నగా, ఇరుకుగా ఉంది. ఏమాత్రం కాలుజారినా ఏ లోయలో పడిపోతామో తెలీదు. ఓ వైపు అడవి చెట్ల ముళ్లు చేతులకు గీసుకుంటున్నాయి. అలాగే ఒకరి వెనుక ఒకరు దిగడం ప్రారంభించాం. పిల్లలు మాత్రం చాలా ఉత్సాహంగా ఉన్నారు. ఎలాగో చిన్నగా చెట్లకొమ్మలు పట్టుకుని నామాలగెని (రాతిగుహ) వద్దకు చేరుకున్నాం.

ఆ ప్రాంతంలో ఆదిమ మానవులు నివాసమున్న ఆధారాలు కనిపించాయి. ప్రకృతి చర్యల ద్వారా ఏర్పడిన రెండు రాతిగుహలు ఉన్నాయి. ప్రస్తుతం అవి వన్యప్రాణులకు, గబ్బిలాలకు నివాసంగా మారిపోయాయి. తిరుమలకు చెందిన స్థానిక ప్రజలు ఇక్కడ పూజలు నిర్వహించడం, యాత్రాకేంద్రంగా సందర్శించడం ఓ సాంప్రదాయంగా ఉన్నట్లుంది. పెద్దపెద్ద మంటలు వేసినట్లుగా (నెగళ్లు) మండిన కట్టెలు, బూడిద కనిపించాయి. ఆ గుహంతా చిమ్మచీకటి. ఎవరెక్కడున్నారో కనిపించదు. ఎలాగో సెల్‌ఫోన్ల బ్యాటరీ లైట్ వెలుతురులో చూడడానికి ప్రయత్నించాం. వేలు, లక్షల సంఖ్యలో గబ్బిలాలు గుహ పైకప్పుకు అంటిపెట్టుకుని తిరుగుతున్నాయి. కిందంతా అవి విసర్జించిన పదార్థం నిండిపోయి మా పాదాలకు మెత్తగా తగులుతోంది.

నామాలగెని కొండల ప్రత్యేకత ఏమంటే తెలుపు, ఎరుపు, పసుపు రంగు మట్టి



సహజసిద్ధంగా తయారు కావడం. అక్కడున్న కోనేటికీ ఓ విశిష్టత ఉంది. అదేంటంటే సూర్యకిరణాలు ఆ కోనేట్లో పడవు. చుట్టూ చీకటి. ఆ కోనేటి లోతెంతో తెలియదు. మొసళ్లు, కొండచిలువలు ఏవైనా ఉన్నాయేమో కూడా తెలియదు.

ఎక్కువ వైశాల్యం కలిగిన ఈ రాతిగుహల నుంచి తిరుమల కొండ అందాలను సందర్శించడం అద్భుతమైన అనుభూతి. అయితే అంతటి అందాలను సందర్శించడానికి సౌకర్యం లేకపోవడం విచారకరం.

ఓసారి ఏడుకొండల స్వామి ఆ మార్గంలో నడచివస్తూ అక్కడున్న కోనేరులో దిగి స్నానం చేసి, తెలుపు, ఎరుపు, పసుపు రంగులో ఉన్న మన్నును నామాలుగా పెట్టుకున్నాడని భక్తుల విశ్వాసం. ఈ కారణంగానే ఆ ప్రాంతానికి నామాలగెవి అని పేరు వచ్చిందని పురాణాలు చెబుతున్నాయి.

అవ్వాచారికోన నుంచి దాదాపు ఐదు కిలోమీటర్ల దూరం అడవిలో ప్రయాణం చేసి కొండలు, మిట్టలు, రాళ్లు దాటుకుని రాతిగుహలను చేరుకోవడం సాహస కార్యమే. ఎలా వెళ్లామో అలాగే మళ్లీ కొండ ఎక్కాం. అక్కడ నుంచి కిందకు చూస్తే తిరుమల ఘాట్‌రోడ్డు అందాలన్నీ నల్లని కొండచిలువల మాదిరి సన్నగా, అందంగా పచ్చదనం మధ్య కనిపించడం అద్భుతమైన దృశ్యం బాధాకరమైన విషయం ఏమంటే [illegible] దుండగులు గుప్తనిధుల కోసం ఈ రాతిగ[illegible] అక్రమ తవ్వకాలకు పాల్పడడం. దాదాపు నాలుగు అడుగుల లోతైన గుంత తవ్వి ఉంది. పురాతన సంపదను ధ్వంసం చేస్తున్నా టిటిడి పట్టనట్లు ఉంది. పాతమెట్ల దారిని పునరుద్ధరించి, స్వల్ప మార్పులతో సౌకర్యాలను కల్పిస్తే భక్తులకు, యాత్రికులకు మంచి సందర్శనీయ స్థలంగా నామాలగెవి ఉంటుందనడంలో ఆశ్చర్యం లేదు.

- అవనిగడ్డ వనజ,

తిరుపతి.





చరిత్ర బురుజుపై స్వతంత్ర పతాక

ఎర్రకోట...లాల్ ఖిల్లా... ఎలా పలికినా మన దేశ స్వాతంత్ర్యోద్యమ వెలుగునీడలకు ప్రతీక ఆ కోట. ఇది ఎన్నో చారిత్రక ఘట్టాలకు నెలవు. మొఘల్‌రాజుల పాలనా వ్యవస్థకు కొలువు. హిందూమహ్మదీయుల సమైక్య స్ఫూర్తికి సజీవ చిహ్నం. స్వాతంత్ర్య సమరయోధుల దేశభక్తికీ, ఆత్మత్యాగాలకూ ప్రేరణనిచ్చి అమూల్యమైన బలిదానాలు చేయించిందీ కట్టడం. ఎన్నో సుదీర్ఘ చారిత్రక పోరాటాల వల్లనే మనదేశంలో బ్రిటీష్ పాలన అంతమైంది. తత్ఫలితమే లాల్ ఖిల్లా మీద త్రివర్ణపతాక రెపరెపలు. ప్రతిష్ఠాత్మకమైన తరతరాల ఈ కట్టడం నేడు దేశ ప్రజల గౌరవానికీ, శాంతి, సహజీవన సమైక్యతకు చిహ్నంగా నిలిచివుంది. స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఎర్రకోట గురించి...మువ్వన్నెల పతాకం గురించి...ఈ వారం అట్టమీది కథలో.

- కె.సాహిల్

ఎర్రకోటను మొఘల్ చక్రవర్తి షాజహాన్ పాతఢిల్లీలో యమునానది ఒడ్డున 17వ శతాబ్దంలో నిర్మించాడు. లాల్ ఖిల్లా అప్పట్లో చక్రవర్తి కుటుంబ నివాసంగా వుండేది. చివరి మొఘల్ చక్రవర్తి బహదూర్ షా జఫర్‌ను బ్రిటిష్‌వారు దేశ బహిష్కరణ చేసేవరకు అంటే 1857 వరకు మొఘలుల రాజధాని నగరం కూడా అదే. షాజహాన్ 1638లో ప్రారంభించిన ఈ కోట నిర్మాణం తొమ్మిదేళ్లపాటు సాగింది. ఔరంగజేబు, ఆ తర్వాత మొఘల్ పాలకులు కోటకు అనేక కొత్త అందాలు అద్దారు.

ఎర్రకోట పర్షియన్, యూరోపియన్, ఇండియన్ కళల కలబోతగా వుంటుంది. ఖిల్లా ప్రతి అంగుళంలోనూ కళాకారుల పనితనం కనిపిస్తుంది. భారతదేశంలోని అత్యంత ప్రధానమైన నిర్మాణాల్లో ఎర్రకోట ఒకటి. భవన నిర్మాణ కౌశలానికి, శక్తికి ఈ కోట నిదర్శనం. నిర్మాణంలోని ప్రతి అంశం ఎంతో కళాత్మకంగా వుంటుంది. ఈ కోట లోపలి స్థలము 6 లక్షల చదరపు గజాలుంటుంది. గోడల యెత్తు 35 గజాలు. కోట చుట్టూ 24 గజాల వెడల్పు, 20 గజాల లోతుగల కందకం తవ్వబడింది. ఈ కోట నిర్మాణానికి అప్పుడే 50 లక్షల రూపాయలు ఖర్చు చేశారు. లోపలి భవనాల నిర్మాణానికి మరో 50 లక్షల రూపాయలైంది. కట్టడాల నిర్మాణం ఎంతో అందంగా, ఉన్నతంగా వుంటుంది. విశాలమైన భవనాలు, వాటి చుట్టూ అందమైన తోటలు, స్నానాల గదులు...రాచరికానికి నిలువెత్తు నిదర్శనంగా గోచరిస్తాయి. ఇంతటి అపురూపమైన కోట కాలక్రమంలో ఎన్నో దాడులకు గురై తన సౌందర్యాన్ని చాలా వరకు కోల్పోయిందనే చెప్పాలి. మహారాజసం వుట్టిపడే ఈ కోట ఒకప్పుడు మహాకవులు, కళాకోవిదులతో కళకళలాడిపోయేది. కవితా కళాకుసుమాలు వికసించేవి. ముస్లింల ఈద్ సందర్భంగా, హిందువుల దీపావళి వంటి పండుగల సందర్భంగా పాదుషాలు ఎంతో ఉత్సాహంగా పాల్గొని ప్రజల ఆనందంలో పాలుపంచుకొనేవారు.

మొఘల్ వంశపు చివరి రాజైన బహదూర్ షా 1837 సెప్టెంబర్ 27వ తేదీన ఢిల్లీ సింహాసనం అధిష్టించాడు. అయితే అప్పటినుంచే బ్రిటిషు ప్రభుత్వం అతని పతనానికి కుట్రలు పన్నసాగింది. ఎన్నో రాజకీయ, ప్రతికూల క్లిష్ట పరిస్థితుల్లో బహదూర్ పట్టాభిషేకం జరిగిందనుకోవాలి. 1857లో మొదటిసారిగా మీరట్‌లో బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా

తిరుగుబాటు జెండా ఎగరవేయబడింది. సైన్యంలో బెంగాల్ ఆర్మీ రెజిమెంట్‌కు చెందిన సైన్యాధికారి మంగల్‌పాండే ఆ తిరుగుబాటుకు నాయకత్వం వహించి గొప్ప సంక్షోభాన్ని సృష్టించాడు. బ్రిటిషు సైన్యం ఆ అధికారిని హతమార్చి తిరుగుబాటును అణచివేయాలని చూసింది. కానీ అతను చనిపోయినా అతను రగిల్చిన తిరుగుబాటు జ్వాలలు చల్లారలేదు. మరింతగా భగ్గుమన్నాయి. తిరుగుబాటు సైన్యం ఎర్రకోటలోకి ప్రవేశించి బహదూర్‌షా ఆదేశాలను పాటించడానికి సిద్ధంగా వున్నామంది. లాల్ ఖిల్లాలో ప్రతి కీలక ప్రాంతంలోను ఆయుధధారులైన సైనిక కేంద్రాలను సన్నద్ధం చేశారు. పోరాటం కూడా ఉధృతం చేయబడింది. బ్రిటిష్ సైన్యం మరింత అప్రమత్తమై అణచివేతను కఠినంగా అమలు జరిపింది. ఆ పోరాటంలో మూడు వేల మందికి పైగా దేశభక్తులను ఉరితీశారు. వేలాదిమందిని కాల్చిచంపారు. లక్షలాదిమంది సైనికుల ప్రాణాలు ఫిరంగుల ధాటికి గాలిలో కలిసిపోయాయి. ఇటువంటి అనేక పోరాటాల చరిత్ర కలిగిన ఎర్రకోటను చూడగానే దేశభక్తులైన ప్రతి భారతీయుడి హృదయం అలనాటి చారిత్రక స్మృతులతో బరువెక్కిపోతుంది. ఉద్వేగభరితమౌతుంది.

వివిధ చారిత్రిక దశల్లో స్వతంత్రంకోసం పోరాడిన ఎందరో వీరులను, ఈ కోటలోనే బంధించి ఉరితీశారు. అజాద్ హింద్ ఫౌజ్‌పైన విచారణ జరిపిందీ ఇక్కడే. ఈ ఎర్రకోటపైనే బ్రిటిష్ పాలకుల పతాకం అనేక సంవత్సరాలు రెపరెపలాడి, భారత ప్రజల బానిస బతుకుల్ని అవహేళన చేసింది. ఎందరో దేశ భక్తులైన ధీరహృదయులు, కవులు, కళాకారులు, ప్రభువులు, బ్రిటిషు ప్రభుత్వ దారుణ శిక్షలకు గురై అమరవీరులయ్యారు. అయితే ఎర్రకోట మహోన్నత వైభవం మహోజ్వలంగా ప్రకాశించి దశదిశలను కాంతివంతం చేసిన రోజుల గురించి కూడా మనం చరిత్రలో చూస్తాం. సుదీర్ఘ కాలం పాటు ఈ కోట నుంచి వెలువడిన ఆజ్ఞలు యావత్ భారత దేశాన్ని శాసించాయి. దీని వైభవ ప్రాభవాలకు తల వంచని శక్తి ఏదీ ఆనాడు దేశంలో వుండేది కాదు. అలాంటి చోటనే 27 జనవరి 1858వ సంవత్సరంలో కడపటి భారత చక్రవర్తి, సుప్రసిద్ధ దేశభక్తుడు అయిన బహదూర్ షా జఫర్ ఒక సాధారణ నేరస్థుడిగా నిర్బంధితుడై బ్రిటిషు పరిపాలకుల ఎదుట విచారణకు ఎదుర్కోవలసి వచ్చింది. ఆ కేసు విచారణ కోట భవనాల సముదాయంలోని ఒకప్పటి ఆయన న్యాయ దర్బారు 'దర్బారె ఖాస్'లో జరిగింది. ఇదే ప్రదేశంలో ఒకానొక రోజుల్లో జఫర్ ఆజ్ఞలు నిర్విఘ్నంగా అమలయ్యేవి. అలాంటి చోటనే జఫర్ నేరస్థుడుగా నిరూపించబడటం చరిత్ర గతికి ఒక తార్కాణం. బ్రిటిష్ పాలకులు ఆయనకు దేశ బహిష్కరణ శిక్ష విధించి రంగూన్ పంపారు. ఆ విధంగా 1862వ సంవత్సరంతో అక్కడే ఢిల్లీ సార్వభౌమత్వపు ఆఖరి వెలుగు కొడిగట్టిపోయింది.

బ్రిటిష్‌వారి కాలంలో కోటను ప్రధానంగా సైనిక శిబిరంగానే ఉపయోగించారు. స్వాతంత్ర్యానంతరం కూడా 2003 వరకు కోటలో ప్రధాన భాగం భారత సైన్యం అధీనంలోనే వుంది. ఐరాస సాంస్కృతిక విభాగమైన యునెస్కో 2007లో ఎర్రకోటను ప్రపంచ వారసత్వ ప్రదేశంగా గుర్తించింది.

మువ్వన్నెల రెపరెపలు

మనదేశ స్వేచ్ఛాస్వాతంత్ర్యాలకు చిహ్నమైన మువ్వన్నెల జండా గురించి చెప్పుకోవాలంటే... త్రివర్ణ పతాక రూపకర్త పింగళి వెంకయ్య. మన తెలుగువాడే. ఆయన సృజించిన జాతీయ పతాకంలో మూడు రంగులుంటాయి. కాషాయం, ఆకుపచ్చ, తెలుపు. ఈ మువ్వన్నెలు కేవలం మూడు రంగుల కలయికే కాదు. ఇది మన సంస్కృతి, ఐక్యత, సంప్రదాయాల కలయిక. జాతీయ జండా సైజు 3:2 వుండాలి. పై భాగంలో కాషాయం, కింది భాగంలో హరిత వర్ణం, మధ్యలో శ్వేత వర్ణం వుండాలి. మధ్య భాగంలో నీలి రంగులో అశోక చక్రం వుంటుంది. ఇందులో 24 గీతలుంటాయి. ప్రారంభంలో జాతీయ పతాకాన్ని గణతంత్ర దినోత్సవం, స్వాతంత్ర్య దినోత్సవం వంటి ప్రత్యేకమైన దినాల్లో మాత్రమే ఆవిష్కరించేవారు. తర్వాత అన్ని రోజుల్లోను మువ్వన్నెల పతాకాన్ని ఎగరేయవచ్చని కేంద్ర క్యాబినెట్ నిర్ణయించింది. ఆగస్టు 15, స్వాతంత్ర్య దినోత్సవం, సందర్భంగా ఎర్రకోటపై జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారు. గణతంత్ర దినోత్సవం నాడు దేశ రాష్ట్రపతి సైనిక దళాల వందనం స్వీకరిస్తారు.

1948 ఆగస్టు 15వ తేదీన మొదటిసారిగా నాటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ దేశ రాజధాని ఎర్రకోటపై మువ్వన్నెల పతాకాన్ని ఆవిష్కరించారు. అప్పటి నుంచే స్వాతంత్ర్యదినోత్సవం నాడు ఎర్రకోటపై జాతీయజండాను ఆవిష్కరించే సంప్రదాయం ప్రారంభమైంది. అలాగే దేశాధ్యక్షుని ముందర మన దేశ సైనిక ప్రతిభాపాటవాల ప్రదర్శన కార్యక్రమాలు జరుగుతాయి. ప్రతి ఏటా ఒక దేశాధినేత ముఖ్య అతిథిగా పాల్గొంటారు.

పతాక నియమాలివే!

అయితే మువ్వన్నెల పతాకాన్ని అగౌరవపరచకుండా కొన్ని నియమనిబంధనలు పెట్టింది మన ప్రభుత్వం. వాటి ప్రకారం చిరిగిన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించకూడదు. జండాను తిరగవేసి ఎగరేయకూడదు. కార్లమీద పరవకూడదు. వ్యక్తిగత వస్త్రాలపై త్రివర్ణ పతాకాన్ని ముద్రించకూడదు. దిళ్లు, చేతి రుమాళ్లు, నేప్కిన్ల మీద మువ్వన్నెల జండాను కుట్టకూడదు. జండాపై ఎటువంటి అక్షరాలను రాయకూడదు. కేంద్రం అనుమతి లేకుండా వాహనాలపై ఎగరేయకూడదు. రైళ్లు, వాహనాల ముందు, వెనక తగిలించకూడదు. మూడు రంగుల బట్ట ముక్కలను కలిపి ఒక పతాకంలాగా చేయకూడదు. పతాకాన్ని నేల మీదగానీ, నీటిలోగానీ పడనివ్వకూడదు. ప్రభుత్వ, సైనిక అంత్యక్రియల సందర్భంలో మినహా మరెక్కడా ఉపయోగించకూడదు. కాళ్లతో తొక్కడం, తగలబెట్టడం కూడా చేయకూడదు. ఒకవేళ పతాకం పాడైపోతే దాన్ని సగౌరవంగా గంగాజలంలో వదిలేయడంగానీ, మట్టిలో పూడ్చిపెట్టడంకానీ చేయాలి.

పతాకావిష్కరణ ఎలా? ఎక్కడ?

మువ్వన్నెల జెండా ఎగరేసిన చోట దానికి ప్రత్యేక గౌరవ స్థానం కల్పించాలి. ప్రభుత్వ భవనాలపై ఎగరేసినప్పుడు సెలవు దినాలతో సంబంధం లేకుండా అన్ని రోజుల్లోను పతాకం రెపరెపలాడుతూనే వుండాలి. ఇందుకు



సూర్యోదయ - సూర్యాస్తమయాలు, వాతావరణాలతో కూడా సంబంధం వుండదు. దేశాధినేతలు కాలం చేసినప్పుడు వారి గౌరవార్థం జాతీయ పతాకాన్ని కొంతసేపు కిందికి దించుతారు. పతాకాన్ని ఎగరవేసేప్పుడుగానీ, దించేప్పుడుగానీ ప్రతి ఒక్కరూ లేచి నిలబడాలి. అలాగే పెరేడ్‌లో జాతీయ పతాకం వున్న వాహనం వస్తున్నప్పుడు కూడా గౌరవార్థం లేచి నిలబడాలి. హైకోర్టులు, సెక్రటేరియట్ కమిషనర్ కార్యాలయం, కలెక్టరేట్లు, జైళ్లు, జిల్లా ప్రభుత్వ కార్యాలయాలు, మున్సిపాలిటీలు, జిల్లా పరిషత్ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఎగరేస్తారు. అదేవిధంగా అంతర్జాతీయ సరిహద్దులు, కస్టమ్ పోస్టులు, చెక్ పోస్టులు, ఔట్ పోస్టులు, ఇతర ప్రత్యేక స్థలాల్లో కూడా జాతీయ పతాకాన్ని ఎగరేయవచ్చు. ఇవికాక విమానాశ్రయాలు, సరిహద్దు పహారా, అంతర్జాతీయ జలాల సమీపంలో వున్న లైట్ హౌస్‌లు దగ్గర కూడా ఎగరేయవచ్చు. దేశాధ్యక్షులు, ఉపాధ్యక్షులు, గవర్నర్లు, లెఫ్టినెంట్ గవర్నర్ల అధికార నివాసాల్లో మువ్వన్నెల పతాకాన్ని రెపరెపలాడించవచ్చు. అదేవిధంగా దేశాధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు ఏదైనా సంస్థను సందర్శించినప్పుడు వారి గౌరవార్థం పతాకావిష్కరణ చేయవచ్చు. విదేశీ దేశాధినేతలు, యువరాజులు, రాజులు, ప్రధానమంత్రులు భారత దేశాన్ని సందర్శించినప్పుడు మన జాతీయ పతాకంతోపాటుగా సదరు ప్రముఖుల జాతీయ పతాకాన్ని కూడా ఆవిష్కరించవచ్చు. భారత దేశాధ్యక్షులు, ఉపాధ్యక్షులు, గవర్నర్లు, లెఫ్టినెంట్ గవర్నర్లు, ప్రధానమంత్రులు, క్యాబినెట్ మంత్రులు, స్పీకర్, భారత ప్రధాన న్యాయమూర్తి, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, మరికొందరు ప్రభుత్వ ఉన్నతాధికారుల వాహనాలపై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించుకునే అవకాశం వుంది. మన దేశ ప్రధాని, అధ్యక్షులు, ఉపాధ్యక్షులు ఏదైనా ప్రత్యేక రైల్లో ప్రయాణం చేస్తున్నప్పుడు డ్రైవర్ బోగీలో జాతీయ పతాకాన్ని వుంచవచ్చు. ఈ పతాకం రైల్వే ప్లాట్‌ఫారమ్‌కు అభిముఖంగా వుండాలి.

పాడవోయి భారతీయుడా!

పదిమందికి సంబంధించిన ఏ ఉత్సవమైనా పాటలు లేకపోతే అసంపూర్ణమే. స్వాతంత్ర దినోత్సవం నాడు కూడా అనేక దేశభక్తి గీతాలు మార్మోగుతాయి. అన్నిట్లోకి ఎక్కువగా వినిపించేది పాడవోయి భారతీయుడా! అన్న శ్రీశ్రీ పాట. 'వెలుగు నీడలు' చిత్రంలోని ఈ పాట అర్థవంతంగానూ సమస్యల ప్రస్తావనతోనూ ఇప్పటికి నిత్యనూతనంగా విరాజిల్లుతున్నది. ఏ వీధిలో చూసినా ఆ పాటతోనే మొదలవుతుంది. మన సినిమాల్లో దేశభక్తి గీతాలు ఒకప్పుడు ఎక్కువగా వుండేవి. ఏదో ఒక వీలు చూసుకుని అలాంటి పాట జొప్పించేసేవారు. అంతర్నాటకాల రూపంలోనూ దేశభక్తి ప్రబోధం, గాంధీ నెహ్రూలను చూపించడం జరుగుతుండేది. భారత మాతకు జేజేలు, మన జన్మభూమి బంగారు భూమి లాంటి పాటలు కూడా వినిపిస్తాయి. సినిమా పాటలను అటుంచితే దేవులపల్లి కృష్ణశాస్త్రి రాసిన 'జయజయజయ ప్రియ భారత జనయిత్రి దివ్యధాత్రి' అన్న పాట కూడా జాతీయ గీతంలాగే ప్రసిద్ధమైంది. నాడు తిలక్ మహాశయుని నోట మార్మోగిన నినాదంతో 'స్వాతంత్రమే నా జన్మహక్కని చాటండి' వంటి పాటలు కూడా ఆ రోజున వినిపిస్తాయి. ఘంటసాల గానం చేసిన పద్యాలు 'అమ్మా సరోజినీ దేవి' వంటివి కూడా వేస్తుంటారు. ఇటీవలి కాలంలోనైతే వందేమాతరం గీతం రహ్మాన్ కట్టిన రాగంలో మార్మోగుతుంటుంది. 'పుణ్యభూమి నా దేశం నమోనమామి' మరీ తప్పనిసరి. భారతీయుడు చిత్రంలోనూ జండా ఎగరేసే సన్నివేశంతో పాటు స్వాతంత్ర దిన సంబరాలను చిత్రించే పాట కూడా వీటిలో ఒకటిగా వినిపిస్తుంది. ఎన్‌డిఎ హయాంలో కార్గిల్ తరహా దేశభక్తి దశలోనూ 'ఖడ్గం, జై' వంటి చిత్రాల్లో మరో తరహా దేశభక్తిని గుప్పించే పాటలుంటాయి. అన్నిటినీ మించి 'అల్లూరి సీతారామరాజు' పాటలు, 'భలేతాత మన బాపూజీ' వంటి పాటలు కూడా ఆ రోజున వింటాము. రేడియోలోనూ టీవీల్లోనూ తెల్లవారక ముందునుంచి చెవుల తుప్పు వదిలిపోయేలా ఇలాంటి పాటలే దంచి కొట్టడం అనివార్యం. చంద్రునికో నూలుపోగులా దేశానికి ఆగస్టు 15న అందించే నివాళి ఇది. ★

ఒకరోజు దేశభక్తులు!

స్వాతంత్ర్య పోరాటం సాగుతున్న కాలంలో జాతీయ జెండా ఎగరేయడం పెద్ద ధిక్కార చర్య. పోలీసుల కళ్లు గప్పి దేశ భక్తులు ఎలాగో పైకి ఎక్కేసి తూటాలు ఒళ్లు చీరేస్తున్నా జండా ఎగరేస్తుండేవారు. ప్రసిద్ధ కమ్యూనిస్టు నాయకుడు హరికిషన్ సింగ్ సూర్జిత్ గర్వాల్‌లో ఆ విధంగా జెండా ఎగరేసిన ఘటన చాలా ఉత్తేజకరమైంది. ప్రీతిలతా వడేదార్ కూడా అలా ఎగరేస్తూనే పోలీసుల కాల్పులకు గురైంది. ఝుండా వూంచే రహే హమారా అన్నది ఒక పెద్ద నినాదం.

దేశ స్వాతంత్ర్యం తర్వాత మాత్రం క్రమేణా జెండా పండుగ తీరు తెన్నులు మారిపోయాయి. ప్రజల దైనందిన జీవిత సమస్యలు పెరుగుతున్న కొద్ది ప్రభుత్వాలు అసంతృప్తి మూటగట్టుకున్న కొద్ది స్వాతంత్ర్య దినోత్సవం మొక్కుబడిగా మారిపోతున్నది. ఆ పోరాట కాలం నాటి త్యాగాలు ఆశయాలకు తిలోదకాలిచ్చిన పాలక వర్గ నేతలు ప్రజలలో నిరుత్సాహం నింపడంతో దేశ భక్తి సంప్రదాయాలకు కూడా ముప్పు ఏర్పడింది. ఇప్పుడు ఆగష్టు 15 అనేది అధికార లాంఛనాలకు రాజకీయ పటాటోపానికి ఆలవాలమై సజీవ చైతన్యం సన్నగిల్లింది.

ఆగష్టు 15 సందడి ప్రధానంగా పిల్లలదే. ఆ రోజు స్కూళ్లలో జెండా ఎగరేయడం, ఉపన్యాసాలు అలా వుంచితే ఆటలు పాటల పోటీలు వంటివి జరుగుతాయి. అన్నిటికన్నా ముఖ్యం మిఠాయిలు కనీసం చాక్లెట్లు పంచి పెడతారు.అసంఖ్యాకమైన పేద, మధ్య తరగతి పిల్లలకు ఇది కూడా అపురూపమే గనక 'జెండా పండుగ' అని మురిసిపోతుంటారు. చిన్న చిన్న జెండాలు కూడా చేతపట్టుకుని లేదా బాడ్జీలు పెట్టుకుని గొప్పగా భావించుకుంటారు.

ఇక నాయక గణాల విషయానికొస్తే జెండా ఎగరేయడం వారికి హోదాకు సంబంధించిన విషయం. కలెక్టర్లు పోలీసుల అధికారులతో పాటు మంత్రులు తమ చూస్తున్న జిల్లాల్లో జెండా ఎగరేస్తారు. ప్రజా ప్రతినిధులు కూడా వారి ఉత్సాహాన్ని బట్టి జెండా వందనం ఏర్పాటు చేసుకుంటారు. అయితే ఈ అధికార తతంగాలను పక్కనబెడితే ఆర్భాటాలకు హంగు దర్పాలకు ఆ సందర్భాన్ని వాడుకోవడం కద్దు. కారులు బారులు తీరించి వీలైనన్ని చోట్ల జండాలు ఎగరేస్తే తమ పట్టు చాటుకోవచ్చన్న ధోరణి చాలా పట్టణాలలో ఛోటా మోటా నాయకులకు పెరిగింది. పార్టీల వారిగా కూడా తాత్కాలిక దిమ్మలు ఏర్పాటు చేసి- అంటే డ్రమ్ములో ఇసుక పోసి మధ్యలో జెండా పాతి సాయంత్రం వరకూ సంరంభం చేస్తారు.ఈ ఒకరోజు దేశభక్తి ముగిశాక మరురోజు షరా మామూలే!



'ఏమి సేతురా లింగా ఏమీ సేతురా !/ అమెరిక హోటల్ కేసుతో ఐఎంఎఫ్ పదవి పోయె / దేశాధ్యక్ష పదవికి పోటీ చేయుదమంటే / పాత కేసులు పట్టుకుంటే / ఏమి సేతురా లింగా నేనేమీ సేతురా !! / దేశీయ విమానమెక్కుద మంటే / గాజుల చేతులు దరికి రావద్దని చెప్పె / ఏమి సేతురా లింగా / నా ఖర్మమేమని చెప్పుదు లింగా !!!' అంటూ రబ్బరు సుత్తితో నెత్తి కొట్టుకుంటున్నాడు అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ మాజీ అధ్యక్షుడు, ఫ్రెంచి సోషలిస్టు పార్టీ నాయకుడు డొమినిక్ స్ట్రాస్ కాన్.



డొమినిక్ స్ట్రాస్ కాన్

పరువూ పాయె... పదవీ పాయె...



సాంద్రా టోరెస్

న్యూయార్క్ హోటల్‌లో గదులూడ్చే ఒక మహిళపై అత్యాచారానికి పాల్పడి 'పరువు లొట్టపోయి' ఎట్టకేలకు కేసు నుంచి బయట పడ్డాడు కాన్. కానీ 'పాత కేసులన్నీ' పొడిచేందుకు పొంచి ఉన్నాయి. లేడికి లేచిందే పరుగన్నట్లు ఈ పెద్దమనిషికి 'మదమెక్కితే' హోటల్ రూమే కాదు, విమానంలో వడ్డించటానికి వచ్చిన వారిని కూడా 'పట్టుకుంటాడట'. ఇప్పటికే అలాంటి రెండు కేసుల్లో బోనెక్కిన ఈ గ్రంధసాంగుడికి ఇప్పుడు కొత్త సమస్య వచ్చి పడింది. దాంతో 'వీడింతే అదో టైపు' అనుకున్న ఫ్రెంచి ఎయిర్‌లైన్స్ "మన విమానాల ఫస్ట్‌క్లాస్‌లో స్ట్రాస్ కాన్ గనుక ఎక్కితే ఆరోజు మహిళలెవరికీ ఆ ఛాయల్లో డ్యూటీలు వేయవద్దు, ఏదైనా కావాలంటే పురుషులే వడ్డించాలని" ఏకంగా ఒక సర్క్యులర్‌నే జారీ చేసిందని లి పారిసియన్ అనే పత్రిక 'బ్రేకింగ్' న్యూస్ ఇచ్చింది.

దేశాధ్యక్ష పదవికి పోటీ చేయాల్సిన మా నాయకుడిని 'బ్రోతల్' కేసులో ఇరి'కించ' పరుస్తారా అంటూ కాన్ అనుచరులు ఆయన స్థానంలో ఐఎంఎఫ్ గద్దె నెక్కిన క్రిస్టిన్ లాగార్డే 'బండారాన్ని' బయట పెట్టారు. ఆమె ఫ్రెంచి ఆర్థికశాఖా మంత్రిగా ఉన్న సమయంలో 543 మిలియన్ డాలర్లను ఒక వ్యాపారవేత్తకు అక్రమంగా చెల్లించారనే ఆరోపణపై విచారణ జరపాలని కోర్టు ఆదేశించింది. తాపీ అనే 'సోషలిస్టుపార్టీ' మాజీ మంత్రి, వ్యాపార వేత్త పార్టీ• ఫిరాయించి గత ఎన్నికల్లో సర్కోజీ 'చంకనెక్కి'నందుకు ప్రతిఫలమట ఇది. 'ఏళ్లకేళ్లు' సాగే ఈ కేసులో నేరం రుజువైతే పదేళ్ళ శిక్ష పడుతుందట. పదవి వచ్చి కూడా అనుభవించకుండా ఈ 'కేసు'లేమిటని లాగార్డే 'లబలబ' లాడుతున్నారు. 'ఫ్రెంచి' పరువు ఎందుకిలా తగలడుతోందో తెలియక పెద్దలు తికమక పడుతున్నారు.

త్యాగరాణి అతితెలివి

సినిమా రంగంలో కోట్లాది రూపాయల సంపాదన వదులుకొని ప్రజాసేవకోసం వచ్చామని చెప్పుకొన్న 'నటసార్వభౌమ, నటశేఖర, మెగాస్టార్'లు అపర 'త్యాగరాజు'లుగా 'రాజకీయ రంగవేదిక'పైకి వచ్చిన విషయం తెలుసు. 'తాటిని తన్నేవాడుంటే వాడి తల తన్నే వాడుంటా'డన్నట్లు లాటిన్ అమెరికాలోని 'గౌతమాల'లో దేశం కోసం 'భర్త'నే వదలి వేసిన 'త్యాగరాణి' నంటూ బయలుదేరింది సాంద్రా టోరెస్. అక్కడి రాజ్యాంగం ప్రకారం అధికారంలో ఉన్న అధ్యక్షుడి కుటుంబీకులెవరూ ఎన్నికలలో పోటీ చేయటానికి వీలులేదు. అధ్యక్ష పదవే ముఖ్యమనుకొని ఎన్నికలకు ముందే విడాకులిచ్చేసింది ప్రస్తుత దేశాధ్యక్షుడు అల్‌వారో కోలోమ్ భార్య సాంద్రా. వచ్చే నెల 11న ఎన్నికలు జరుగుతాయి.'నేను నా భర్తకు విడాకులిచ్చి దేశ ప్రజలతో బంధం వేసుకుంటున్నాను. అని సాంద్రా ఉద్వేగంతో చెప్పిందని పత్రికలు వర్ణించాయి. ఇదేం గొడవ, అధ్యక్షుడు, ప్రథమ మహిళే ఇలాంటి పనులకు పాల్పడితే మతం, దేశం పరువేంగాను అంటూ కాథలిక్ బిషప్పులు 'గుర్రు'గా ఉన్నారట. "మా అక్క నామినేషన్ తిరస్కరించాలంటూ" సాంద్రా చెల్లెలు కోర్టుకెక్కింది. రెండు సంవత్సరాల క్రితమే సాంద్రా ఎన్నికలలో పోటీకి సిద్ధమౌతున్నట్లు 'వికీలీక్స్ పత్రాలు' బయటపెట్టాయి. దానిలో భాగంగానే దారిద్ర్య నిర్మూలన పథకానికి ఆమె బాధ్యత తీసుకొని బడిపిల్లలున్న కుటుంబాలకు నెలకు 40 డాలర్ల నగదు పంపిణీ పథకం ప్రారంభించింది. వ్రతం చెడ్డా ఫలం దక్కనట్లు ఇప్పుడు సాంద్రా విడాకులిచ్చి భర్తను కోల్పోయింది. ఆమె ఎన్నికలలో పోటీ చేయటానికి అనర్హురాలంటూ గతంలో కోర్టు ఇచ్చిన తీర్పును ఆగస్టు తొమ్మిదిన గౌతమాలా రాజ్యాంగకోర్టు సమర్థించటంతో అసలు అభ్యర్థే లేకుండా ఇప్పుడేం చేయాలంటూ సాంద్రాతో పాటు అధికార పార్టీ కూడా లబోదిబోమంటోంది.

కుక్క పాటి చేయని మనుషులు

రాకెట్ యుగం, ఇంటర్నెట్ యుగం వంటివి ఇప్పుడు పదజాలం పాతబడిపోయింది. అమెరికా పుణ్యమా అని ఇప్పుడు 'పొదుపు యుగం' ప్రాచుర్యంలోకి వచ్చింది. భార్యాభర్తలు కొట్టుకుంటూ బిడ్డల ఆలనా పాలనా వదలి వేసినట్లుగా అమెరికాలోని 'గాడిద-ఏనుగు' పార్టీలు ఈ మధ్య కాలంలో ప్రతిదానికీ కుమ్ములాడుకుంటూ సామాన్య అమెరికన్లను 'సంక్షోభానికి' వదలి వేస్తున్నాయి. ఇదంతా చూసిన ఒక కుక్కకు చిర్రెత్తుకొచ్చింది. అమెరికాలో మనుషులు 'మా పాటి' చేయటం లేదంటూ 'భౌ భౌ' మంది. అది చెప్పిన 'ఓ కుక్క కథ' సారం ఇది. తనతో పాటు పుట్టిన ఒక 'చిన్నది' మిగతా కుక్కలకి మల్లే 15 ఏళ్లకే జబ్బు చేసి కాలం చేసింది. పుట్టినప్పటినుంచి గిట్టిన దాకా దానికి అయిన ఖర్చు 36,846.24 డాలర్లు (అక్షరాలా 16లక్షల 66వేల 103 రూపాయలు). దీనిలో తిండికి అయిన ఖర్చు రోజుకు రెండు డాలర్లయితే 'మెడికేర్' బిల్లు 6.73 ఢాలర్లు. అమెరికాలో ఒక కుక్కకు అయ్యే ఒకరోజు మందుల ఖర్చుతో భారత్ వంటి పేద దేశాలలో నాలుగైదు కుటుంబాలు కడుపు నింపుకోవచ్చు. అమెరికాలో బీమా చేయించుకుంటే కుక్కలకైనా, మనుషులకైనా చికిత్స, మందుల కంటే 'పరీక్షల'కు ఎక్కువ ఖర్చు అవుతుంది. మా చిన్నది చావబోయే చివరి రోజుల్లో దాని గదిని చూస్తే ఒక పెద్ద మందుల గోడౌన్‌లో ఉంది. ఐరన్ డ్రాప్స్‌తో పాటు రోజుకు పన్నెండు గోలీలు, కీళ్ల నొప్పులకు బామ్ రాసేవారు. ఎందుకంటే లోపం జరిగితే డాక్టర్లపై కేసు వేస్తారు కదా. అందుకుగాను ఒక డజను రకాల మందులు వేస్తే ఏదో ఒకటి పని చేయవచ్చు. లేదా ఇన్ని వేసినా పనిచేయలేదు, మా తప్పేంలేదని వైద్యులు కోర్టులో వాదించవచ్చు. మా చిన్నదాని చివరి గంటలో అయిన ఆసుపత్రి ఖర్చు 918.09 డాలర్లు. దాన్ని పూడ్చిపెట్టేందుకు అయ్యే ఖర్చును కూడా ఆసుపత్రివారు ముందే వసూలు చేశారు. అమెరికాలో పెంపుడు జంతువుల బీమాకు రోజుకు ఒక డాలరు చెల్లించాలి.

- సత్య

కథ

అప్పుడే వాన వెలిసింది. పల్లెంతా కడిగిన కుండలా ఉంది. గుడిసెలన్నీ నడినెత్తిన జుట్టు ముడేసి తపస్సు చేసుకుంటున్న మునుల్లా ఉన్నాయి. వాటి మధ్య అక్కడక్కడ అగ్గిపెట్టెల్లాంటి సిమెంటు ఇళ్లు. ఊరికి దూరంగా విసిరేసిన రాయిలా ఉందాపల్లె.

సెల్యూట్

- పి. పున్నారావు

ఆమె సంగతి పల్లె మొత్తం మారుమోగింది. గుడిసెల్లో గుసగుసలు, ఇళ్లల్లో ముచ్చట్లు అన్నీ ఆమె గురించే. వీధిమలుపులో, సందులో, గొందిలో... ఎక్కడ ఇద్దరు ముగ్గురు కూడినా అక్కడ ఆడామగ, చిన్నాపెద్దా, ముసలీముతకా అనే తేడా లేకుండా కథలు కథలుగా అందరూ ఆమె గురించే ఆసక్తిగా, ఆశ్చర్యంగా చెప్పుకుంటున్నారు.

సంతమ్మ దిట్టమైన మనిషి. మంచి మేని ఛాయతో పండిన గుమ్మడి పండల్లే వుంటుంది. పాలకంకిలాంటి నవ్వుమొహం. కళ్లు అల్చిప్పల్లా ఉంటాయి. తల ఎప్పుడూ చింపిరి జుట్టుతో చిందరవందరగా ఉంటుంది. గలగలా మాట్లాడినా, కిలకిలా నవ్వినా ఆమెది మల్లెపువ్వంటి మనసు. కష్టజీవి. ఇద్దరు మనుషుల పనిచేస్తుంది. అందుకే ఆమెకి పని దొరకని రోజంటూ ఉండదు.

సంతమ్మ భర్త నరసన్న. సన్నగా, బక్కపలచగా, తాటాకు రేకులా ఉంటాడు. ఇంకా చెప్పాలంటే సరిగ్గా ఆమెలో సగం కూడా ఉండడు. తిండికి తిమ్మరాజు, పనికి పోతురాజు. ఒకరోజు పనిచేసి వారం రోజులు పడుకుంటాడు. సంపాదన తక్కువ. సరదాలెక్కువ. భార్య చేసిన చాకిరంతా మందు రూపంలో ఖర్చు చేస్తుంటాడు.

ఒకరోజు తాగొచ్చి "ఒసేయ్... ఏం చేత్తన్నావే ఇంట్లో..." అని కేకలేశాడు.

"ఏంది మావా ఇయ్యాల కూడా తాగొచ్చావా?!" తన భర్త మాటతీరులోని మార్పు పసిగట్టి గబగబా గుడిసెలో నుండి బయటికొస్తూ బాధగా అంది.

"యహే... నీ.... మగాడన్నాక తినాలి, తాగాలి, సుఖపడాలి" కొబ్బరి మట్టలాగ అటూ ఇటూ వూగుతూ ప్రపంచంలో దాగున్న రహస్యాన్ని బయటపెట్టినట్లు చెప్పాడు. పొద్దుపొడుపు మొహమ్మీద పడగానే "ఇదే ఆఖరు. ఇక జీవితంలో మందు ముట్టను" అని భార్య దగ్గర బాసలు చేసేవాడు. ఒట్టు పెట్టేవాడు. ప్రమాణాలు చేసేవాడు. పొద్దుగూకగానే అవన్నీ మందులో కలిపిన సోడాలయ్యేవి.

"మింగ మెతుకు లేదుగానీ మీసాలకు సంపెంగ నూనె అన్నాడంట నీలాంటోడు. తాగినోడి మాటకీ, తాటాకు చప్పుళ్లకీ తేడా ఏముంది?" అని తనలో తనే తిట్టుకుంటూ, కోడిగుడ్లు తెచ్చి కూర చేసింది. నిజానికి ఆరోజు రాత్రికి ఏదో పచ్చడి చేసింది. కానీ అతను బాగా తాగున్నాడు. ఎంతనుకున్నా ఆమెకి భర్త. అతను ఉన్నంతవరకే ఈ తాళి. తోడున్నంత వరకే ఈ పసుపు, కుంకుమ, గాజులు, పూలు. ఇవన్నీ ఉంటేనే ఏ స్త్రీకైనా గౌరవం. భర్తలేని ఆడదానికి సమాజంలో విలువ లేదు. అందుకే తన భర్త సారాయి తాగొస్తే, ఆ సారాయి తన భర్తని తాగకుండా చూసుకుంటుంది. గుడ్డు, చేప, మాంసం వంటివి వండిపెట్టి కాపాడుకుంటుంది.

భర్తకి భోజనం వడ్డించి ఎదురుగా కూర్చుంది సంతమ్మ. అతను మత్తుగా తూలుతూ తింటున్నాడు.

"చేసిన కష్టమంతా ఇట్టాగ తాగి తగలేస్తే ఎట్టాగ మావా?" అతని వైపు చూస్తూ ఆవేదనగా అంది.

"హు... తాగినా, తిరిగినా నేను మగాణ్ణే. అడగటానికి నువ్వెవరు? ఇంకెప్పుడూ ఇట్టా అడగమాకా" అంటూ హూంకరించాడు. అసలే తాగున్నాడు. ఆ మత్తులో ఏదేదో వాగాడు. తాను ఇంద్రుణ్ణి, చంద్రుణ్ణి అన్నాడు. ఆ వూరికి తనే కింగునన్నాడు. రేపొచ్చే పండక్కి చుక్కల చీర, వన్నెల రవిక తెచ్చి ఆమెని రాణిని చేస్తానన్నాడు. ఆమె మాత్రం అవన్నీ వినీవిననట్టు, పట్టించుకోనట్టు భావరహితంగా ఉంది. అలా కాకుండా ఎదురు మాట్లాడితే ఏం జరుగుతుందో ఆమెకి బాగా అనుభవమే.

ఇంతలో అతను ఆముదం తాగినవాడిలా మొహం పెట్టాడు. ఆమె భయంగా అతని వైపు చూసింది. నోట్లోకి రెండు వేళ్లు పోనిచ్చి మెల్లగా బయటికి లాగాడు. తెల్లగా నలిగిపోయి ఉంది కోడిగుడ్డు పెంకు. అది చూసిన ఆమెకి అరికాల్లోనుండి సన్నగా వణుకు పుట్టుకొచ్చింది.

"గుడ్డొలిసేది ఇంతేనా?" అని గుడ్లురిమాడు.

"పొరపాటయింది. ఇంకెప్పుడూ ఇట్టా జరగదయ్యా" అని ఆమె ప్రాధేయపడింది.

అయినా అతను వినలేదు. ఏదో ఒక వంకతో ఆడదాన్ని తిట్టాలి, కొట్టాలి. వారానికొకసారైనా పేడ తట్టని విరగ్గొట్టాలనేది అతని నమ్మకం. అలా చేయకపోతే భార్య నెత్తినెక్కి కూర్చుంటుందని, మాట వినదని అతని భయం.

కొద్దిసేపటి తర్వాత నరసన్న అలసిపోయి కూర్చున్నాడు. ఇంతలో అతనికి కడుపులో ఎవరో చెయ్యిపెట్టి కెలుకుతున్నట్లనిపించింది. వెంటనే ఇంటినిండా, ఒంటినిండా బొలబొలా కక్కేశాడు. ఒళ్లంతా చెమటలు పట్టి కళ్లు తిరిగి కిందపడిపోయాడు. సంతమ్మ అదిరిపడి లేచింది. నేలమీద అటూఇటూ దొర్లుతూ, అసహ్యంగా ఉన్న భర్తకి మళ్లీ స్నానం చేయించి మజ్జిగ తాపి పడుకోబెట్టింది.

అతను ఏం తాగుతాడో, ఎంత తాగుతాడో కానీ అప్పుడప్పుడు ఇలా ఇల్లు, ఒళ్లు పాడుచేసుకుంటుంటాడు. మొదట్లో సంతమ్మ కంగారు పడేది. తర్వాత్తర్వాత అర్థం చేసుకుంది. ఇరుగుపొరుగు వాళ్లంతా "పెళ్లాం అంటే ఇలా వుండాల, నరిసిగాడు పెట్టి పుట్టాడు" అని చెవులు కొరుక్కునేవారు. ఎలాగైనా వారిద్దరిమధ్య చిచ్చు పెట్టాలనుకునేవాళ్లు అతని పక్కన చేరినవాళ్లు.

నున్నటి తారురోడ్డు మీద వేగంగా దూసుకొచ్చి, ఏదో గుర్తొచ్చిన దానిలా ఆగింది ఆర్టీసీ బస్సు. మాసిన బట్టలతో, పాత గుడ్డ సంచి చేత బట్టుకుని అందులోనుండి దిగాడొక యువకుడు. ఎర్రగా, బొద్దుగా ఉన్న అతని అందం మురికి పట్టి ఉంది. అప్పుడే మంచినీళ్ల కడవతో అటుగా వస్తున్న సంతమ్మ అతన్ని చూసి "ఇప్పుడేనా రావడం" అని పలకరించింది.

"అవునక్కా" జవాబిచ్చాడా యువకుడు.

"మీ నాన్నకి ఎట్టుందిరా?" జాలిగా అడిగింది.

"పర్లేదక్కా. రెండు మూడు రోజుల్లో ఇంటికి

పంపుతామన్నారు డాక్టరుగారు" కాస్త స్థిమితంగా చెప్పాడు.

"అసలేం జరిగిందిరా?" ఆరా తీసింది సంతమ్మ.

"ఆ రోజు ఒంట్లో కాస్త నలతగా ఉండి పడుకున్నా. ఇట్టుండి నువ్వేం ఎల్తావులేరా. ఈ ఒక్క రాత్రికి నే ఎల్తానని నాన్నే శనగసేనుకి కాపలా ఎల్లాడు. చేనుకాడికి ఎల్లాక ఎవరో ఎనక నుండి దొంగదెబ్బ తీశారంట నాయాళ్లు" చివరి మాటల్ని ఆవేశంగా వొత్తి పలికాడు.

"వాళ్లెవరో తెలిసిందా మరి?" ఆశ్చర్యంగా, సందేహంగా అడిగింది.

"ఎట్టా తెలుసుద్దక్కా. దొంగనాకొడుకులు. మొహాన ముసుగేసి కొట్టారంటక్కా" ఉబికి వస్తున్న కన్నీటిని దిగమింగుతూ అన్నాడు.

"అబ్బాయిలు తండ్రి పోలికతో ఉంటే తండ్రికి కీడు జరుగుద్దంట. మరి నువ్వేమో అచ్చు మీ నాన్న పోలికతో ఉంటివి" అంటూ సమస్యని తనకు తెలిసిన నమ్మకంతో ముడేసింది. ఇంతలో ఇళ్లు రావడంతో ఎవరింట్లోకి వాళ్లు వెళ్లారు.

నల్లటి మబ్బులు ఆకాశాన్ని కమ్మేశాయి. నరసన్న పుల్లుగ తాగున్నాడు. అయినా ఇంకా మత్తు నెత్తికెక్కలా. అందుకని ఇంకో బాటిల్ తీసుకుని తలమీది పోసుకున్నాడు. తర్వాత తల బాగా విదిల్చి "అసలు దీని సంగతి ఇయ్యాలే తేలుత్తా" అన్నాడు. పక్కనున్న మిగిలిన నలుగురూ అతన్ని ఇంకొంచెం రెచ్చగొట్టారు.

"ఒసేయ్.. సంతా" అరిచినట్టు గట్టిగా పిలిచాడు.

ఆ పిలుపు కొత్తగా అనిపించిందామెకు. ఆ గొంతులో కనిపించిన కసాయి తనానికి తుళ్లిపడి బయటికొచ్చింది. సారాలో మునిగితేలిన భర్తను చూసి "ఓ మావా.. ఏందిదంతా? నీకేమైనా పిచ్చిపట్టిందా?" కంగారు పడుతూ అడిగింది.

"పిచ్చి నాక్కాదే. నీకు పట్టిందే మదపిచ్చి" కళ్లెర్రజేసి అన్నాడు.

ఆ మాటలు ఆమె గుండెల్లో సూదుల్లా గుచ్చుకున్నాయి. పెళ్లైన పాతికేళ్ల తర్వాత గూడా అటువంటి మాటల్ని భరించలేకపోయింది. దగ్గరికెళ్లి భర్తను పట్టుకుని "ఏంది మావా ఈ మాటలు?" అని ఏడ్చింది.

"నాటకాలాపే నంగనాచి... ఇంకెన్నాళ్లాడతావే ఈ రంకులాట?" అంటూ ఆమె జుట్టు పట్టుకుని మెడ వెనక్కి విరిచి క్రూరంగా చూస్తూ "వాడా రేత్రి వాడయ్యని చేనికి పంపి బతికిపోయాడు. ఈ రేత్రి నువ్వెట్టా బతికి బట్ట కడతావో చూత్తా" అన్నాడు. తన పట్టునుండి విడిపించుకోడానికి ప్రయత్నిస్తున్న ఆమెను దూరంగా నెట్టి

"సిగ్గు లేదంటే నీకు? వాడు బస్సు దిగీ దిగ్గానే సరాసాలాడ్డం మొదలెట్టావు?"అని ఆమె దగ్గరికొస్తూ అన్నాడు.

బయట ఆకాశం భోరుమని వర్షిస్తోంది.

ఇప్పుడామెకు అంతా అర్థమైంది. ఏం జరిగిందో, ఏం జరగబోతోందో ఊహించింది. తమ మధ్య ఉన్నది అక్కా తమ్ముళ్ల సంబంధమే తప్ప అక్రమ సంబంధం కాదని పెద్దగా అరిచి చెప్పాలనిపించింది. కానీ మదినిండా అనుమానపు తెరలు కమ్మిన భర్త ఆమె చెప్పేదేమీ వినిపించుకునేలా లేదు. పైగా పగబట్టిన తాచులా కాటేయడానికి బుసలు కొడుతున్నాడు. మృత్యువులా మీదకొస్తున్నాడు.

తనకి ఈరోజు చావు మూడిందనుకుని భయంతో వణికిపోయింది సంతమ్మ. కళ్లు గట్టిగా మూసుకుని తన తల్లిని ఒక్కసారి తలచుకుంది. ఎందుకంటే కూతురుగా, కోడలుగా, భార్యగా ఎలా మసలుకోవాలో నేర్పిందామె. పుట్టినింటిని, మెట్టినింటిని గరిటె తిప్పినంత సులభంగా మెప్పించి, ఒప్పించిన ఘనాపాటి ఆమె. అందమైన వెన్నెల రాత్రుల్లో తల్లి చెప్పిన కథలు ఇప్పటికీ గుర్తే. వాటిల్లో తనకిష్టమైన మాయలఫకీరు కథ అప్రయత్నంగానే తన మదిలో మెదిలింది.



వాడు మాయల ఫకీరు. అందమైన అమ్మాయిల్ని చెరబట్టే దుర్మార్గుడు. వాడి పీడ విరగడ చెయ్యడానికి ఎంతోమంది ప్రయత్నించి వాడి మాయలకు బలయ్యారు. పైగా వాడి ప్రాణం వాడి దగ్గరుండదు. అప్పుడు రాకుమారుడు తెలివిగా వాడి ప్రాణం ఎక్కడుందో కనిపెడతాడు. ధైర్య సాహసాలతో ఏడు సముద్రాలు దాటుతాడు. అక్కడున్న దెయ్యాల మర్రిచెట్టు దగ్గరికెళ్లి ఆ చెట్టు తొర్రలో ఉన్న చిలుకను పట్టి చంపుతాడు. మాయల ఫకీరు మరణిస్తాడు. ఆడవాళ్లంతా ఆనందిస్తారు.

మరి ఇప్పుడు ఆచారాలు, సంప్రదాయాలు, కట్టుబాట్లతో బందీయై కాపురం పేరుతో మగాడికి ఊడిగం చేసిన భార్యని, పెళ్లి పేరుతో తనని తాను కోల్పోయి, బతుకు శూన్యమై, దాన్ని భర్తతోనే భర్తీ చేసుకోవాలని కలలుగనే అమాయకురాలిని రక్షించేదెవరు? తన ఆత్మగౌరవాన్ని మగాడి పాదాల దగ్గర తాకట్టు పెట్టిన ఈ అభాగ్యురాలిని కాపాడేదెవరు? ఎవరూ లేరు. రారు. తనకి తానే తుదవరకు తోడు.

సంతమ్మకు గుండెలమీద ఏదో బరువుగా ఉన్నట్లు తోచింది. అది పదే పదే ఎదని బలంగా తంతున్నట్లు అనిపించింది. మెల్లిగా కంపిస్తున్న చెట్టులాగ కళ్లు తెరిచి చూసింది. తన మెడని మృత్యువులా కౌగిలించుకుని ఎగతాళి చేస్తున్న తాళి కనిపించింది. గుండెని రాయి చేసుకుంది. ఇంతకాలం మగవాడి అధికారాన్ని తన మెడలపై మోసినందుకు, తన తెలివితక్కువ తనానికి తనను తానే నిందించుకుంది. సిగ్గుపడింది. ఇక దాన్ని సహించలేక, తనను తాను చంపుకోలేక మెడలో ఉన్న తాళిని తెంపి భర్త మొహాన కొట్టింది.

మబ్బులు తొలిగాయి. చుక్కలతో అలంకరించబడిన ఆకాశం నిర్మలంగా ఉంది. నేలమీద పడిన వాననీరు పల్లెమురికిని మోసుకుని దూరంగా పోతోంది. ఇప్పుడు ఆమె గుండెల నిండా స్వేచ్ఛావాయువులని పీల్చుకుని నింగిలో రెపరెపలాడుతున్న ఒక దేశపు జాతీయ జెండాలా ఉంది.

పల్లె కొడుతోంది సెల్యూట్. ఊరు చేస్తోంది సెల్యూట్. వాడ చెబుతోంది సెల్యూట్. దేశమంటోంది సెల్యూట్.

★

కథలకు ఆహ్వానం

మన చుట్టూ అనేక సంఘటనలు జరుగుతుంటాయి. వీటిలో ఎన్నో సంఘటనలు మనసును మెలిపెడుతుంటాయి. అవి సామాజికమైనవి కావచ్చు. ఆర్థికమైనవి కావచ్చు. మరేవైనా కావచ్చు. వాటిని ప్రతిబింబించే... బాధితులను చైతన్యపరిచే... సామాజిక స్పృహ కలిగించే... కథలను మాకు పంపండి. ప్రచురిస్తాం. పారితోషికం వుంటుంది. అయితే తెల్లకాగితం మీద ఒకవైపు మాత్రమే రాయాలి. రాతలో ఏడు కాగితాలకు మించకూడదని మనవి.

మా చిరునామా:

కథ శీర్షిక, ఆదివారం అనుబంధం, ప్రజాశక్తి, మోటూరు హనుమంతరావు భవన్, 21/1, ఆజామాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా, హైదరాబాదు.

పిల్లలు ఎందుకు పుట్టడం లేదు?

వికాసం

పెళ్లవగానే అందరూ ఎదురుచూసే తీపి కబురు కొత్త పెళ్లికూతురు నెల తప్పడం. కొంతమంది ఈ కబురు త్వరగా చెప్పేస్తారు. మరికొంతమందికి ఇలాంటి కబురు చెప్పడానికి కొన్ని సంవత్సరాలు పడుతుంది. ఇటువంటి దంపతులు పిల్లలు పుట్టేందుకు ఎవరు ఏ చిట్కాలు చెప్పినా పాటిస్తారు. మొదట్లో దాంపత్య జీవనం సాగిస్తూ తమకు తెలిసిన విధంగా మందులు వేసుకుంటారు. మూలికా వైద్యం అనుసరిస్తారు. నాటు వైద్యుల్ని కూడా కలుస్తారు. మొత్తమ్మీద తమకొక బిడ్డ కలగాలన్నది వాళ్ల కోరిక. అయినప్పటికీ బిడ్డలు కలగకపోతే...

- సి.వి. సర్వేశ్వరశర్మ
ఫోన్ నెం: 9866843982
sarma.chavali@gmail.com

ఏ పద్ధతీ కలిసిరాని దంపతులు ఒకే ఇంట్లో వుంటున్నా కూడా అపరిచితుల్లా జీవితం గడుపుతుంటారు. పెళ్లైన వెంటనే మనిషిలో వంధత్వం మొదలు కాదు. మంచి ఆరోగ్యమనేది అనేక సంవత్సరాల ఆరోగ్యకరమైన ఆహారం, జీవనం వల్ల లభిస్తుంది. కొన్ని అంశాలు మన చేతిలో ఉంటాయి. మరికొన్ని అంశాలు అర్థం కావడమే కష్టమవుతుంది.

ఎవరు కారకులు?

బిడ్డలు పుట్టక పోవడానికి దోషం ఎవరిలో ఉంది? ఒకప్పుడయితే స్త్రీ గర్భం ధరించలేకపోతే దోషం ఆమెదని, ఆమె గొడ్రాలని, పనికి మాలినదని ముద్ర వేసేవారు. మగవాడు పరిపూర్ణుడనే అపోహ ఉండేది. దంపతుల మధ్య నిస్సారతకు భార్యాభర్తల్లో ఎవరో ఒకరు కారణం కావచ్చు, లేదా ఇద్దరూ కావచ్చు. ఇంకా ఇతర కారణాలు కూడా ఉండొచ్చు. ఇటువంటి కేసుల్లో 33 శాతం మగవారు, 33 శాతం ఆడవారు కారణం కాగా మిగిలిన 34 శాతానికి కారణాలు పూర్తిగా తెలియరావడం లేదు. ప్రతి ముగ్గురు మగవారిలో ఒకరికి ఏదో ఒక సమస్య ఉంటుంది. దీనివల్ల కొంతమందికి సంతాన సామర్థ్యం ఉండడం లేదు. వేగంగా వాహనాలు నడపడం, అతిగా మద్యం సేవించడం, తినకూడనివి తినడం వంటి వాటివల్ల మగవారిలో పునరుత్పత్తి శక్తి దెబ్బతింటోంది. కొంతమంది మగవారిలో 35 సంవత్సరాలకే వీర్యంలో క్వాలిటీ తగ్గిపోతోంది. అటువంటి వారికి పిల్లలు పుట్టించే సామర్థ్యం క్షీణించిపోతుంది. కొన్ని పరిశ్రమల్లో పనిచేసే మగవారి వృషణాలు ఎక్కువ ఉష్ణానికి గురికావడం వల్ల వారి వీర్యం పలుచబడిపోయి సంతానం పొందే సమర్థత కోల్పోతున్నారు. చిన్నతనంలో గవదలు వంటి రోగాల వల్ల శాశ్వతంగా వృషణాలు హానికి గురవుతుంటాయి.

మగవారిలో వంధత్వానికి కారణాలు

♦ ఏదో ఒక రకమైన అనారోగ్యం ♦ వైద్య చరిత్ర (గవద బిళ్లలు, సుఖరోగాల వంటివి) ♦ శస్త్రచికిత్సల చరిత్ర (వృషణాలకు శస్త్ర చికిత్స, గజ్జలలోని హెర్నియా మరమ్మతు, శస్త్రచికిత్స వంటివి) ♦ వృత్తిపరమైన ప్రమాదాలు (అధికంగా వేడికి గురికావడం, విష పదార్థాల ప్రభావానికి లోను కావడం వంటివి) ♦ ఔషధాలు (కీమోథెరపీ) ♦ పొగతాగడం, మద్యం సేవించడం

ఆడవారిలో కారణాలు

వయసు కారణంగా చాలామందిలో సంతానం పొందే సమర్థత కోల్పోతుంటారు. వయసు పెరుగుతుంటే ఆడవారికి సంతానం కలిగే అవకాశాలు సన్నగిల్లుతుంటాయి. వైద్య చికిత్స చేయించినా ఇటువంటి వారిలో సత్ఫలితాలు అంతంత మాత్రంగానే ఉంటాయి. తక్కువ వయసుగల యువతుల్లో అండాశయం పలుచగా ఉంటుంది. ఫలితంగా సంతానం కలిగే అవకాశాలు బాగా తక్కువగా ఉంటాయి.

♦ గైనకాలజీ పరిస్థితులు ♦ అండాశయం సరిగా పనిచేయలేకపోవడం, రుతుస్రావం బాగా తగ్గిపోవడం, సెర్వికల్ మ్యూకస్ లోపాలు, యుటిరిన్ ఫైబ్రాయిడ్స్, ఎండోమెట్రియోసిస్... మొదలైనవి. ♦ సంధాన సమస్యలు ♦ క్రమరహిత రుతుస్రావం ♦ పెల్విక్ ఇన్‌ఫెక్షన్స్ (ప్రస్తుతం లేదా పూర్వం) ♦ టి.బి (క్షయ) వంటి ప్రస్తుత రోగాలు ♦ పొగ తాగడం, మద్యం సేవించడం.

90 శాతం స్త్రీలు ఏడాదిలోపుగానే గర్భం ధరిస్తారు. క్రమం తప్పకుండా శృంగార జీవితం గడిపే దంపతుల విషయంలో 95 శాతం స్త్రీలు రెండు సంవత్సరాలలోపు గర్భం ధరిస్తారు. ఈ కాల వ్యవధిలో సంతానం కోసం చికిత్స అవసరం లేదు. ప్రయత్నించినా సాధారణంగా వైద్య చికిత్సకు వైద్యులు ఇష్టపడరు. ఈ సమయం దాటితే స్పెషలిస్టుని సంప్రదించడం మంచిది.

వైద్యుని దగ్గరకి ఎప్పుడు వెళ్లాలి?

పెళ్లైన మూడు సంవత్సరాల తర్వాత కూడా సంతానం కలుగకపోతే ♦ స్త్రీ వయసు 38 సంవత్సరాలు దాటితే ♦ మగవారిలో తక్కువ లేదా అసాధారణ వీర్య కణాలు ఉన్నప్పుడు ♦ వంధత్వానికి కారణాలు పూర్తిగా తెలుసుకున్న తర్వాత వైద్యచికిత్స ప్రారంభిస్తారు.

కొన్ని ముఖ్య సంగతులు

పిల్లలు కలుగని దంపతుల్లో 15శాతం మందిలో లోపానికి ఒకటికి మించి కారణాలు ఉంటాయి. మగవారికి వీర్యపరీక్ష ప్రాథమిక పరిశోధనగా చేయిస్తారు. వీర్యం ఉండాల్సిన స్థాయిలో ఉండకపోతే రెండు లేదా మూడు నెలల కాలవ్యవధిలో మళ్లీ పరీక్ష నిర్వహిస్తారు. దీనికి సంబంధించిన వైద్యచికిత్సలు అవసరం మేరకు అందిస్తారు. ఆడవారి విషయంలో వైద్య పరీక్షలు కొంచెం ఎక్కువగా చేయాల్సి వస్తుంది. రుతుచక్రంలో వేర్వేరు సమయాల్లో అనేక హార్మోన్ల స్థాయిని కనుగొంటారు. దాన్ని బట్టి అండాశయంలో అండం విడుదల లోపాలను తెలుసుకుంటారు. సంతాన సాఫల్య కేంద్రాలకు వెళ్లే ఆడవారిలో 20 శాతం మందికి అండాశయ సమస్యలు ఉంటాయి. క్రమ పద్ధతిలో అండం విడుదల కాకపోతే హార్మోన్ల చికిత్స చేస్తారు. ఆడవారికి సెర్వికల్ మ్యూకస్ దళసరిగా తయారై ఉండడం, మగవారికి శీఘ్రస్ఖలనం, మగతనం లేకపోవడం లేదా తదితర శారీరక అసాధారణాలు ఉంటే స్త్రీ సెర్విక్సులోకి వీర్యాన్ని పంపుతారు. ఇటువంటి చికిత్స ఆరోగ్యకరమైన ఫెలోపియన్ ట్యూబులు గల ఆడవారికే వీలవుతుంది. గర్భం ధరించే అవకాశాలు పెంచేందుకు స్త్రీలకు ఫెర్టిలిటి ఔషధాలు ఇస్తారు. దీనివల్ల అండాశయం నుండి కనీసం ఒక అండమైనా విడుదలయ్యేందుకు ఉత్తేజం కలుగుతుంది. కొంతమందికి అండంతో వీర్యకణాలు ఫెలోపియన్ ట్యూబ్‌లో సాధారణ పరిస్థితిలో కలవడం చాలా కష్టం లేదా అసంభవం కావచ్చు. విట్రో ఫెర్టిలైజేషన్‌లో ఇటువంటి సమస్యలకు పరిష్కారంగా శరీరానికి వెలుపల ఒక గ్లాసు డిష్‌లో వీర్యం, అండం ఫలదీకరణ చెందిస్తారు. దీననే కల్చర్ డిష్ అంటారు. సంతానం పొందేందుకు ఇంకా ఎన్నెన్నో అధునాతన విధానాలు అమల్లోకి వచ్చాయి. కేసును బట్టి వైద్య నిపుణులు తగిన పద్ధతి ఎన్నుకుంటారు. ★

కొత్త పుస్తకాలు

ప్రతి ఊరి కథలు





నీతి, నిజాయితీ, అభిమానం, అంకితభావం... ఇలాంటి మాటలకు కాలం చెల్లిపోయిన రోజులివి! బతకలేని వాళ్ల మాత్రమే ఉపయోగించే పదాలుగా వీటికి ముద్రపడిపోయాయి. అయితే, విలువలను పాటించే వ్యక్తులపట్ల గౌరవభావం ఎప్పటికీ ఉంటుంది. అలాంటి వ్యక్తుల కథలే 'చివరి మనుషులు'. రచయిత చిలుకూరి దేవపుత్రకు తెలుగుమీడియం అంటే మితిమీరిన అభిమానం. అలాగే ఈ కథలకు అనంతపురం నేపథ్యం. అయినా ఎక్కడికైన సరిపోతాయి. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి, విద్యార్థుల అతీగతీ పరిచయం ఉన్నవారికి 'గుండెతడి' కథలోని ఆత్మ బాగా అర్థమవుతుంది. తాను పెంచిన తీరు పిల్లలు హర్షించడంలేదా అన్న తండ్రి అనుమానాన్ని పిల్లలు 'రెండు ఉత్తరాలు'లో ఆర్తిగా వివరించారు. 'చివరి మనుషులు' కథ బాగున్నా తెలుగు మీడియంలో చదివిన విద్యార్థులే సమాజాన్ని అర్థంచేసుకుంటారని, సమస్యలపై ప్రశ్నించగలరని భావించడం పొరపాటు. మారుతున్న కాలాన్ని బట్టి నేడు ఇంగ్లీషు మీడియంలో చదవాల్సిన పరిస్థితి. లేకుంటే అది వారి భవిష్యత్తుకే ఆటంకం. 'గ్రహణం' కథ సైతం ఇదే భావాలను నొక్కి చెబుతుంది. 'మమకారం' కూడా ఇంచుమించు అలాంటిదే అయినా చెప్పదలుచుకున్న విషయాన్ని చక్కగా విశదీకరించారు. 'కామందు' కథ గ్రామాల్లో భూబకాసురుల అత్యాశకు అక్షరరూపం. అన్నెం పున్నెం యెరుగని అమాయకులను అకారణంగా కటకటాలపాలు చేసే పోలీసుల దౌర్జన్యాలే 'విడుదల' కథ. వద్దనుకున్నవారే చేదోడువాదోడుగా నిలిస్తే కలిగే భావాలే 'సుశీల' కథ. 'మట్టి గాజులు' ఓ వ్యంగ్య కథ. 'సుందరం కసి తీరలేదు' పురుషాహంకారానికి ఓ చురక. 'ఆగస్టు పదహైదు' చిన్నపాటి ఉత్కంఠతో మొదలై సరదాగా ముగుస్తుంది. 'పిలుపు' కథ నవ్వించినా సామాన్య ఉద్యోగస్తుని సాధకబాధకాలేంటో చెప్పకనే చెబుతుంది. 'సవారి' పల్లెటూరి ఆప్యాయతలు మరవలేని మనసులకు హత్తుకునే కథ. 'ఆరు గ్లాసులు' పేదల కడగండ్లు పట్టించుకోని ఓ రాతిగుండె నిర్వాకం. నిరుద్యోగం మనిషి ఆలోచనలను ఎలా దిగజార్చుతుందో 'రాక్షసనీడ' కథ కళ్లెదుట నిలుపుతుంది. 'ఖూనీ దే' అర్థంలేని కథ. 'ఇరుకు' ఓ తల్లి ఆక్రోశం, 'మొదటి బహుమతి'లో మీడియా మాయాజాలమైతే... 'మానవత్వం' కథలో మానవత్వం నిజంగానే పరిమళించింది. ఏతావాతా చెప్పొచ్చేదేంటంటే... ఈ కథలు పాఠకునికి మిశ్రమ అనుభూతి కలిగిస్తాయి.

చివరి మనుషులు, పేజీలు: 104, వెల: 50/-, ప్రతులకు: విశాలాంధ్ర పబ్లిషర్స్.

- కె. అరుణ

జీవితకాలం

రచయిత మిద్దె సింహశ్రీ శ్రీకాంత్ తన అనుభవాన్ని పుస్తకంగా రాసి పాఠకులకు అందించారు. సినీ వినీలాకాశంలో స్టార్స్‌గా వెలిగినవారు, వారి జీవిత అనుభవాన్ని చాలామంది పుస్తకాలుగా రాశారు. పాఠకుల్లో చైతన్యం కలిగించారు. ఇటీవల మల్లెమాల (ఎమ్.ఎస్.రెడ్డి), త్రిపురనేని మహారథి లాంటి వారు తమ అనుభవాలు పుస్తకాలుగా ప్రచురించారు. డాన్సర్‌గా, సీరియల్ నిర్మాతగా, నటుడిగా బుల్లి తెరపై, వెండి తెరపై కళారంగ ప్రతిభను చూపిన శ్రీకాంత్ ఔత్సాహికులకు ప్రేరణగా ఈ పుస్తకాన్ని రాయలేకపోయారు. "మిద్దె" అనగానే జానపద కళాకారుడు శ్రీరాములు గుర్తొస్తారు. స్వీయ అనుభవాలకు ఆధ్యాత్మిక కోణంలోని పురాణ కథాకథనం జోడింపు రచనకు వన్నె తేకపోగా... పాఠకునికి బోరు కలిగిస్తుంది. ఆరోగ్యం - గుండె దాని ఆరోగ్య రహస్యాలు (పేజీ 49), దళిత చైతన్య దీప్తి 'కాన్షీరాం పాటే' అదే జీవితం! (పేజీ 63), గాంధీ సిద్ధాంతాలు ఇప్పుడు అత్యంత అవసరం (పేజీ67) అంటారు కవి. ఈ రెండూ ఒక ఒరలో ఇమడవు కదా!! భూస్వాములు - పెట్టుబడిదార్లు ఈ సమాజానికి ధర్మకర్తలు అన్నాడు గాంధీ. పెత్తందారీ వర్గాన్ని తిప్పికొట్టే దళిత చైతన్యం విప్లవ చైతన్య స్ఫూర్తి, వర్గ స్పృహ అవసరం కదా! కొన్ని కొన్ని అంశాలపై లఘు వ్యాసాలున్నాయి. హెచ్.ఐ.వి (పేజీ75), మందుల మాయాజాలం (పేజీ 76), స్నేహం (పేజీ90), పెద్దల అనుభవాలు కావాలి (పేజీ111), వ్యాసాలు పాఠకుల్ని కొంత ఆలోచింపజేస్తాయి. సినీ దర్శకునిగా ఎదిగిన శ్రీకాంత్ తాను పడిన ఇబ్బందులు, పట్టుదలగా పై స్థాయికి ఎదిగిన తీరు... సినీ రంగంలో ప్రవేశించాలనుకునే వారికి సూచనలు, సలహాలు... మార్గ నిర్దేశనం చేసేలా ఈ స్వీయానుభవ సంపుటి రాస్తే ప్రయోజనం, ఉపయోగం కూడా!

జీవిత కాలం (స్వీయానుభవ సంపుటి),
రచన : సింహశ్రీ మిద్దె (శ్రీకాంత్‌రెడ్డి)
పేజీలు : 124, వెల : 50/-, ప్రతులకు : కళ్యాణి హెబిటేట్స్, ప్లాట్ నెం. 468, ఫిల్మ్ నగర్, జూబ్లీ హిల్స్, రోడ్ నెం.87, హైదరాబాద్ - 34. ఫోన్ : 9849518990

- తంగిరాల చక్రవర్తి



పాట పుట్టుక

బి.ఎస్.రాములు
పేజీలు: 176,
వెల: 90/-,
ప్రతులకు:
విశాల సాహిత్య అకాడమి
2-2-647/ఎ/57,
సాయిబాబా నగర్,
శివం రోడ్,
హైదరాబాద్13.

సూది నానీలు

యెన్నం సత్యం
పేజీలు: 124,
వెల: 60/-,
ప్రతులకు:
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్
4-1-435, బ్యాంక్ స్ట్రీట్
విజ్ఞాన్ భవన్,
హైదరాబాద్500001.



కవలలు ఏవి?

హాయ్.. ఇక్కడ ఆరు బంతులు, బ్యాటులున్నాయి! అవన్నీ చూడ్డానికి ఒకేలా ఉన్నాయి. కానీ వాటిలో రెండు మాత్రమే కవలలు. అవేంటో చెప్పకోండి చూద్దాం.



జవాబు: 5,6

చిత్ర విచిత్రం

అయ్యో! ఎవరైనా వచ్చి కాపాడండి ప్లీజ్!

పొన్నంగి

గోరువంక అంత ఉండే ఈ పక్షికి తోక చాలా చిన్నగా ఉంటుంది. ఆకుపచ్చ, ఎరుపు, పసుపు, తెలుపు, నీలం... ఇలా అనేక రంగులు కలిసిన శరీరంతో చాలా అందంగా కనిపిస్తుంది. ఎగిరేటప్పుడు ఈ పక్షి రెక్కల అంచులు తెల్లని మచ్చలతో మెరుస్తుంటాయి. పగలంతా నేలమీదే తిరుగుతుంది. భయమేసినప్పడు, రాత్రి సమయాల్లో మాత్రం చెట్లపైకి ఎక్కుతుంది. నేల మీద పరుగెత్తేటప్పుడు పెద్ద పెద్ద గంతులు వేస్తుంది. అదే సమయంలో ఆహారం కూడా వెతుక్కుంటుంది. ఇది వెళ్లేదారిలో అడ్డొచ్చిన ఎండుటాకులను పక్కకు నెట్టి మరీ ముందుకు పోతుంది. సంతోషంతో ఉన్నప్పడు దాని చిన్ని తోకను పైకీ కిందికీ ఆడిస్తుంది. దీని అరుపు జంట ఈలపాటలా ఉంటుంది. అది కూడా తెల్లవారుజామున, చీకటి పడేటప్పడు, వర్షం పడేముందు మాత్రమే అరుస్తుంది. కూతవేసేటప్పుడు శరీరాన్ని భలే తమాషాగా పెడుతుందిలే. శరీరాన్ని నిట్టనిలువుగా ఉంచి తల వెనక్కు వంచుతుంది. ఒక పక్షి అరిస్తే దానికి తోడు మరో నాలుగు పక్షులు అరుస్తుంటాయి. ఇది తన గూడును గుండ్రంగా కట్టుకుంటుంది.

విహంగం

హ్హా...హ్హా

భవిష్యత్తు

టీచర్: లోకేష్! "నేను ఒకతన్ని చంపాను" అనే వాక్యాన్ని భవిష్యత్తు కాలంలో ఎలా చెప్తారు?

విద్యార్థి: మీరు జైలుకు వెళ్తారు.

పక్కింటి నుంచి...

టీచర్: వెస్ట్ ఇండీస్ నుండి మనదేశానికి ఎగుమతయ్యే వస్తువులేంటి?

విద్యార్థి: నాకు తెలియదు టీచర్.

టీచర్: నీకు తెలుసు. మనం పంచదారను ఎక్కడి నుంచి తెచ్చుకుంటాం?

విద్యార్థి: పక్కింటి నుంచి అరువు తెచ్చుకుంటాం.

నా వెనుక...

చీమ : ఏనుగు మామా! నీ వయసెంత?

ఏనుగు: నాలుగు సంవత్సరాలు.

చీమ: ఏంటీ? నాలుగేళ్లకే ఇంత పెద్దగాఎలా అయ్యావు?

ఏనుగు : నేను కాంప్లాన్ తాగుతాగా. అందుకే. మరి నీకెన్నేళ్లు?

చీమ : 14 ఏళ్లు.

ఏనుగు : అవునా? మరి ఇంకా ఇంత చిన్నగా వున్నావేం?

చీమ : ఎందుకంటే నేను ఫెయిర్ అండ్ లవ్‌లీ రాసుకుంటాగా.

వంద పదాలు ఏవో...

A,B,C అక్షరాలు లేకుండా ఇంగ్లీషులో వంద పదాలు చెప్పగలరా? చాలా ఈజీ. మీకో చిన్న క్లూ. అవన్నీ వరుసగా ఉంటాయి. మరి త్వరగా ఆలోచించి చెప్పండి. ఎన్ని చెప్తే అన్ని మార్కులు వస్తాయి.

ఆ అంకెలు ఏవి?



పక్కనున్న గళ్లలో అడ్డువరుస మొత్తం కలిపితే ఆరు వస్తుంది. నిలువు వరుసలోని అంకెల మొత్తం ఎనిమిది. నాలుగు మూలల్లోని అంకెలు కలిపితే 10 వస్తుంది ? ఇంతకీ మిగతా గళ్లలో ఏ అంకెలు వెయ్యాలో చెప్పండి.

వంద పదాలు : ONE, TWO, THREE, FOUR.... ఇలా HUNDRED వరకు వంద పదాలు వరుసగా రాసి చూడండి. ఒక్కదాన్లో కూడా A,B,C అక్షరాలు రావు.

ఆ అంకెలు ఏవి? :

	3	
2	2	2
	3	

రంగులు నింపేద్దాం...!

చిన్నారులూ... రాకుమారుడు, రాకుమారి చక్కగా ఉన్నారు కదూ. వీళ్ల డ్రస్సులకి ఏ రంగులు వేస్తే మరింత బావుంటారో చూసి చకచకా వేసేయండి.



ఏమేం వున్నాయ్!

బుజ్జాయిలూ...ఈ బొమ్మలో మీకు ఏం కనిపిస్తుంది? కింద సముద్రంలో ఉవ్వెత్తున ఎగిసిపడే అల, పైన మబ్బులు అంటారా! అయితే మీరు తప్పులో కాలేసినటల్టే. సరిగ్గా చూసి ఈ బొమ్మలో ఏం కనిపిస్తున్నాయో చెప్పండి.

జవాబు: అలల్లో ఓ మనిషి, మబ్బుల్లో గుర్రం కనిపిస్తుంది.

ఏది ఎక్కడ?

ఫ్రెండ్స్... కింద ఓ కుక్కపిల్ల ఉంది. పక్కనే దానికి సంబంధించిన విడి భాగాలు ఉన్నాయి. మీరేం చేయాలంటే ఆ భాగాల్ని ఎలా అమరిస్తే సరైన ఆకారం వస్తుందో చూసి పెట్టేసెయ్యండి.



మాటల కోట - 65

రూపకల్పన : కర్లపాలెం

■	1		2	■	3			■
4	■	■		■		■	■	5
	■	■	6	7		■	■	
8		9	■		■	10		
■	■		■		■		■	■
11			■		■	12		13
	■	■	14		15	■	■	
	■	■		■		■	■	
■	16			■	17			■

అడ్డం :

1. మనసుకవి ఆత్రేయ ప్రత్యేకత (3)
3. వసంత రుతువు, నిన్నటి తరం కథానాయిక (3)
6. సినారె సమరం దీనితోనే (3)
8. మండలాలు రాకముందు ఇదే ఉండేది (3)
10. పల్లెటూరు అనాగరికులని ఇలాగ కూడా అనేవారు (3)
11. స్వామివారు (3)
12. కొంటెవాడిని అటునుండి పిలవండి (3)
14. ఆడవారు కంటికి పెట్టుకునేది. కటిక చీకటితో కూడా పోలుస్తారు (3)
16. జీత్తులకు ..... (3)
17. రావిశాస్త్రిగారి రాంబాబుకి జోడు (3)

నిలువు :

2. మంచి బుద్ధి గలవాడు (3)
3. చేరదీయు (3)
4. హిందీజనం. ఈ పేరు ఎక్స్‌ప్రెస్‌తో ముళ్లపూడి కథకూడా రాశారు (3)
5. జలచరాలు (3)
7. మిడిమిడి జ్ఞానంతో ఎగిసిపడే పాటు (5)
9. పాలగుమ్మి పద్మరాజుగారి ప్రసిద్ధ నవల. బ్రతికిన.... (3)
10. నూతిలోని గొంతుకలు – వినిపించిన కవి. దేశదిమ్మరి (3)
11. ఆగస్టు 15 మన దేశానికి (3)
13. సూర్య దేవాలయం గల స్థలం (3)
14. 'మగధీర' కథానాయిక (3)
15. సెన్సారు వారి ఆయుధం (3)

మాటలకోట - 64 జవాబు

1 గ	2 ను	లు	■	■	3 కాం	చీ	4 పు	రం
■	దు	■	5 క	వి	త	■	నా	■
6 కో	రు	కొం	డ	■	■	7 నం	ది	■
హి	■	■	8 ప	9 చ్చ	నా	కు	■	10 న
11 నూ	నూ	12 గు	■	ట	■	13 శ	న	గ
రు	■	14 లా	ప	ము	15 వి	■	■	ర
■	16 శి	బి	■	■	17 వి	చా	18 ర	ము
■	బి	■	19 స	మి	ధ	■	వా	■
20 త	రం	గ	ము	■	■	21 ప్రా	ణా	లు

హ్హ... హ్హ...

లోపలికి

బామ్మ: ఒరే మీ టీచర్ మన ఇంటికి దగ్గర్లోనే వుందట్రా. వస్తున్నానని ఫోన్ చేసింది. లోపలికొచ్చి కూర్చో.

మనవడు: నువ్వు చనిపోయావని చెప్పి స్కూలు ఎగ్గొట్టానుగానీ ముందు నువ్వు లోపలికెళ్లు.

ఇంటర్వ్యూ

(ఒకతను పోలీసు ఉద్యోగం కోసం ఇంటర్వ్యూకి వెళతాడు)

ఇంటర్వ్యూ చేసే వ్యక్తి: గాంధీని చంపింది ఎవరు?

వ్యక్తి: థ్యాంక్యూ సార్. నాకు ఈ ఉద్యోగం ఇచ్చినందుకు. ఇప్పుడే గాంధీని చంపిందెవరో పరిశోధన మొదలెడతాను!

కలం స్నేహం

హాయ్ చిన్నారి నేస్తాలూ!

మీకూడా వీళ్లలాగా కలంస్నేహం చెయ్యాలని ఉందా? మరి ఆలస్యం ఎందుకు? ఒక పోస్ట్‌కార్డు తీసుకొని మీ పేరు, వయసు, తరగతి, స్కూలు, హాబీలు, చిరునామా రాయండి. ఆ తర్వాత మీ కలర్‌ఫోటోను జతచేసి పోస్ట్ చెయ్యండి. అంతే ఎంచక్కా ప్రచురిస్తాం. అన్నట్టు, ఈ పుస్తకాన్ని మీ స్నేహితులకూ చూపించి అన్ని విషయాలు చెప్పండి. వాళ్లకు కూడా కలం స్నేహం చెయ్యాలని వుంటే కార్డు మీద రాసి మాకు పంపమనండే. మరి మా అడ్రస్

కలంస్నేహం, బాలనేస్తాలు, మోటూరు హనుమంతరావు భవన్, 21/1,
ఆజమాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా, హైదరాబాద్.

పేరు: బి. జగన్ రెడ్డి
చదువు: 9వ తరగతి
వయస్సు: 14 సం॥
స్కూలు: జి.హెచ్.ఎస్
లక్ష్యం: పోలీస్ కావడం
హాబీలు: క్రికెట్, కబడ్డీ ఆడడం
చిరునామా: బి. జగన్ రెడ్డి
సన్నాఫ్ : బి. బాల్యా, తూంపల్లి,
సిరికొండ, నిజామాబాద్.

పేరు: డి. లావణ్య
చదువు: 6వ తరగతి
వయస్సు: 11 సం॥
స్కూలు: చైతన్య కాన్సెప్ట్ స్కూల్
లక్ష్యం: టీచర్ కావడం
హాబీలు: డ్రాయింగ్, స్కిప్పింగ్
చిరునామా: డి. లావణ్య
డాటరాఫ్ : గురువర్మ,
హుజూర్‌నగర్, రెడ్డి బజార్, నల్లగొండ.

పేరు: కె. అశోక్
చదువు: 10వ తరగతి
వయస్సు: 15 సం॥
స్కూలు: వంశీ హైస్కూల్
లక్ష్యం : పోలీస్ కావడం
హాబీలు: డ్రాయింగ్
చిరునామా: కె. అశోక్
సన్నాఫ్ : పూల్ సింగ్,
కోమ్మపట్టలేండ,
బాన్సువాడ, నిజామాబాద్.

పేరు: కె.క్రాంతి కుమార్
చదువు: 9వ తరగతి
వయస్సు: 14 సం॥
స్కూలు: ప్రజ్ఞా హైస్కూల్
లక్ష్యం: చీఫ్ మినిస్టర్
హాబీలు: హాకీ, చదరంగం
చిరునామా: కె.క్రాంతి కుమార్
సన్నాఫ్ : దేవీ సింగ్, మైలారం,
బీర్కూర్, నిజామాబాద్.

పేరు: కె. దిలీప్
చదువు : 10వ తరగతి
వయస్సు : 15సం॥
స్కూలు :వంశీ హైస్కూల్
లక్ష్యం : ఇంజనీర్ కావడం
హాబీలు : డ్రాయింగ్,క్రికెట్ ఆడడం,
టీవీ చూడడం,
చిరునామా : కె. దిలీప్
దేవీ సింగ్, మైలారం,
బీర్కూర్, నిజామాబాద్.

పేరు: కె. వినోద్
చదువు: 10వ తరగతి
వయస్సు: 15 సం॥
స్కూలు: వాసు హైస్కూల్
లక్ష్యం: ఇంజనీర్ కావడం
హాబీలు: డ్రాయింగ్,
షటిల్ ఆడడం
చిరునామా: కె. వినోద్
సన్నాఫ్ : దేవీ సింగ్,
మైలారం,
బీర్కూర్, నిజామాబాద్.

జలంలో మ్యూజియం

మ్యూజియంను సందర్శించడం ఓ అద్భుతమైన అనుభూతి. ముందు తరాలవారి గురుతులను ఎంతో జాగ్రత్తగా సేకరించి, భద్రపరచి మన ముందుంచిన వారిని ఆ క్షణంలో ఎంతగానో అభినందిస్తాం. అయితే నీటి లోపల మ్యూజియం చూశారా ఎప్పుడైనా. ఈ ప్రశ్నే వింతగా వుండొచ్చు. అలాంటివి ఎక్కడైనా వుంటాయా అన్న అనుమానం కూడా రావొచ్చు. ఇదిగో ఇక్కడ మీ ముందున్న శిల్పాలు అందులోవే. ఇది మెక్సికోలో వుంది. దీన్ని బ్రిటిష్ శిల్పి జాసన్ డికైర్ టైలర్ సృష్టించారు. ప్రపంచవ్యాప్తంగా నీటిలోపల వున్న మ్యూజియాలలోకెల్లా అతి పెద్దది ఇదే. కదిలించడానికి వీలు లేని పద్ధతిలో ఇందులో మొత్తం 400 శిల్పాలను ఏర్పాటు చేశారు. అన్నీ మెరైన్ సిమెంట్‌తో తయారు చేసినవే. వీటి బరువు 180 టన్నులకు పైగా వుంటుంది. ఇందుకోసం శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు, కళాకారులు, బిల్డర్లతో కూడిన పెద్ద బృందమే పనిచేస్తోంది. అంతా బానే వుందిగానీ ఈ మ్యూజియంను సందర్శించడం ఎలా? అన్న అనుమానం వచ్చే వుంటుంది. అద్దాలు అమర్చిన బోట్లలో సందర్శకులకు వీటిని చూయిస్తారట!